సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
18 గురువారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08

# అభివృద్ధి సంక్షేమం రెండు సమపాలలో అందిస్తా

## టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ : లక్కిరెడ్డి పల్లి మండలం నందు టిడిపి కార్యాలయము ప్రారంభోత్సవం, ఆత్మీయ సమావేశంకు వెళ్లిన రాయచోటి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళ వాయిద్యాలు, భారీ గజమాలతో ఘన స్వాగతం పలికిన స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ జన సందోహంతో లక్కిరెడ్డిపల్లె పురవీధులలో రోడ్ షో నిర్వహించి ర్యాలీగా వెళ్లి నూతన టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవం చేసి, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలోకి

8 లో

# నాయకులు "ఫర్ సేల్"




**బేరం కుదిరితే గోడ దూకేయడమే! - అసంతృప్తి కాదు ఆదాయమే ప్రధానం - జోరుగా కొనసాగుతున్న జంపింగ్‌లు -నవ్వుల పాలవుతున్న రాజకీయం - ఓటు కంటే నోటికి ప్రాధాన్యత**

4 లో

స్టాక్ ఫర్ సేల్ అనే బోర్డులు చాలా చోట్ల షాపింగ్ మాల్స్ లోనూ, దుకాణాల్లోనూ కనిపిస్తాయి. ప్రస్తుతం ఇలాంటి బోర్డులు ఏమీ లేకుండా కొంతమంది నాయకులు ఫర్ సేల్ అనే ట్యాగ్ లైన్ తో రాజకీయాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఎన్నికల సీజన్ కీలక దశకు చేరుకోవడంతో అందిన కాడికి దండుకునేందుకు నాలుగు ఓట్లు ఉన్న ప్రతి నాయకుడు ప్రయత్నిస్తున్నారు. వాళ్లు అనుకున్న బేరం కుదిరితే వెంటనే కండువా మార్చేస్తూ పార్టీ మారేందుకు నానా కాకమ్మ కథలు చెబుతూ ప్రజల చెవుల్లో పువ్వులు పెడుతున్నారు..

# అక్కడంతా గప్ చుప్..!

**ఎన్నికల వేడి అసలే లేదు**
**నాయకుల జాడ కనిపించడం లేదు**
**ఆ రెండు మండలాలపై నిర్లక్ష్యమేలా!**
**వ్యూహామా, నిర్లక్ష్యమా**
**గెలుపు కావాలంటే ఇక్కడ మెజార్టీ రావాల్సిందే**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ఆ రెండు మండలాలలో ఎన్నికల సందడి కనిపించడం లేదు. అంతా గప్ చుప్ గానే వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎవరు విజయం సాధించాలన్న ఆ రెండు మండలాలలో మెజార్టీ రాకుంటే అది అసాధ్యమే. మరి అంత కీలకమైన మండలాలలో ఇప్పటికీ కూడా ఎన్నికల వేడి మొదలవలేదంటే మరి అది వ్యూహమో లేక అలసత్వమో తెలియదు గాని ఈ నిర్లక్ష్యానికి ఏ పార్టీ భారీ మూల్యం చెల్లించుకుంటుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఇంతకీ రైల్వే కోడూరు నియోజకవర్గం గెలుపోటములు నిర్ణయించే ఆ రెండు మండలాలు ఏవి అనుకుంటున్నారా ఒకటి పుల్లంపేట, రెండోది పెనగలూరు. గత 5 ఎన్నికలలో వైయస్ఆర్సీపీ పార్టీ గెలుపు జెండా ఎగరవేసేందుకు, టిడిపి పార్టీ పరాజయం పాలు అయ్యేందుకు ఈ రెండు మండలాలే దోహదపడ్డాయి. అయితే ఈసారి రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎలాగైనా గెలవాలని చూస్తున్న కూటమి పార్టీలు గాని, మరోసారి జెండా ఎగరేయాలి అనుకుంటున్నా వైసిపి పార్టీ కానీ ఇప్పటివరకు ఈ రెండు మండలాలలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ రెండు మండలాలలో ప్రచార జోరు లేకుండానే అంతా లోలోపలే గప్ చుప్ గా రాజకీయాలు నడిపిస్తుండడంతో మరి ఈ పరిణామాలు ఎవరికి మేలు కలిగిస్తాయి అని పలువురు చర్చించుకుంటున్నారు.

**అసంతృప్తి నాయకులతో వేగేదెలా?**

పుల్లంపేట, పెనగలూరు మండలంలో అసంతృప్తి నాయకులకు దెబ్బకు పార్టీలు ఎలా ముందుకు వెళ్లాలో తెలియక తలలు పట్టుకుంటున్నాయి.

6లో

# ధ్వజారోహణంతో శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానముల పర్యవే క్షణలో ఆలయ అర్చకులు జేఈవో వీర బ్రహ్మం, ముఖ్య అతిథుల సమక్షంలో ధ్వజ రోహణం కార్యక్రమంతో ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మో త్సవాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు శ్రీ సీతా రామ లక్ష్మణ ఉత్సవమూర్తులను నూతన వస్త్రాలతో అత్యద్భుతంగా అలంకరించి పల్లకిపై ఆసీనులను గావించారు. పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సాంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10: 30 నుంచి 11:00 గంటల మధ్యలో గరుడ పతాకాన్ని ఆవాహం చేశారు. కంకణ బట్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ పండితులు శాస్త్రోక్తంగా ద్వాజారోహణ ఘట్టాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలివచ్చారు. టిటిడి జెఈఓ వీరబ్రహ్మం మాట్లా డుతూ ద్వజారోహణంతో ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మో త్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రధానంగా 20వ తేదీ హనుమంత వాహనం, 22వ తేదీ సీతారామ కళ్యాణోత్సవం, 23వ తేదీ రథోత్సవం, 25వ తేదీ చక్రతీర్థ స్నానం, 22వ తేదీ సాయంత్రం 6. 30 నిమిషాల నుంచి 8:30 నిమిషాల వరకు టీటీడీ పర్యవేక్షణలో శ్రీ సీతారామ కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా యంత్రాంగంతో

6లో



## పరామర్శించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలం మామిళ్ళ పల్లె గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సింగల్ విండో చైర్మన్ పురుషోత్తం రెడ్డికి కాలుకు దెబ్బతగలడం వల్ల ప్రథ మ చికిత్స చేయడం జరిగింది. తండ్రిగారైన పెద్దిరెడ్డి వెంగల్ రెడ్డి ఆరోగ్యం బాగా లేని సందర్భంగా వారిని కూడా పరామర్శించి మనోధైర్యం చెప్పిన ఎమ్మెల్సీ డిసి గోవిం దరెడ్డి బద్వేలు యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి వారితో పాటు జడ్పిటిసి గురువిరెడ్డి, ఎంపీపీ నిర్మల నారాయణ, మాజీ ఎంపీపీ రామ కృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్, మండల జేఏసీ కన్వీనర్ చిత్తా రాజశేఖర్ రెడ్డి మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ జెట్టి బోయిన సింగరయ్య కలస పాడు వైసిపి నాయకుడు రాంబాబు ఉప సర్పంచ్ వీరారెడ్డి బూత్ కన్వీనర్ ఖాతా సుబ్బారెడ్డి బూత్ కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి ఇంజనీర్ కొండారెడ్డి మామిళ్ళపల్లి మహానందిపల్లె వైఎసిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కమలం గూటికి చేరిన భువనేశ్వరి సత్య

**- పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కిరణ్ కుమార్ రెడ్డి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణం, నీరుగట్టువారి పల్లికి చెందిన బలమైన బిసి నాయకుడు,చేనేత సామాజిక వర్గానికి చెందిన భువనేశ్వరి సత్య కమలం గూటికి చేరారు. బుధవారం కలికిరిలోని మాజీ ముఖ్యమంత్రి,రాజంపేట పార్లమెంటు ఉమ్మడి పార్టీల అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో 300 మంది అనుచరులతో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.బీజేపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా భువనేశ్వరి సత్య మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం అభివృద్ధిలో పరుగులు పెడు తుందన్నారు. ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ఎన్డీఏ కూట మి అధికారంలోకి రావాలన్నారు. ముఖ్యంగా పోలవరం, రైల్వే ప్రాజెక్టులు, ఓడరేవులను అభివృద్ధి చేసిన ఘనత భాజపాదేనన్నారు. ఈ ఐదేళ్ల పాలన కాలంలో రాష్ట్ర అభివృద్ధికి వైకాపా, ముఖ్యమంత్రి జగన్ చేసింది శూన్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులను తప్పుదోవపట్టించిన ఘనత వైఎస్సార్సీ పీదేనన్నారు. త్వరలో జరుగబోవు ఎన్నికల్లో రాజంపేట ఎంపీగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని, మదనపల్లె నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషాను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భువనేశ్వరి సత్యతోపాటు శ్రీకాంత్, ఎన్.రెడ్డిశేఖర్, చలపతి, ఎన్.సి. రెడ్డెప్ప, మంజు, రత్న, డి.నాగరాజ, ఎ.రాము,సుబ్బు, ఆంజనేయులు, చంద్ర శేఖర్, వెంకటేష్ తదితరులు పార్టీలో చేరినవారిలో ఉన్నారు.

## వై.ఎస్.షర్మిల బస్సు యాత్రకు అపూర్వ స్పందన



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీసిసి అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి మదనపల్లిలో నిర్వ హించిన బస్సు యాత్ర సూపర్ సక్సెస్ అయినట్లు మదనపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వై.ఎస్.షర్మిల బస్సు యాత్రకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం శుభసూచకమన్నారు.దీనిని బట్టి చూస్తే ఏపీ ప్రజలు అధికార వైసిపి,ప్రతిపక్ష టిడిపి,జనసేన పార్టీలపై ఎంత అసంతృప్తితో ఉన్నారో అర్థమవుతోందన్నారు.ఏపీ ప్రయోజనాలను బిజెపికి తాకట్టు పెట్టిన వైసిపి,టిడిపిలకు ఓట్లు అడిగే నైతిక హక్కులేదని విమర్శించారు. ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వకుండా భారతీయ జనతా పార్టీ తీవ్ర అన్యాయం చేసిందన్నారు.ఏపీకి మంచి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. తనకు ఒక అవకాశం కల్పిస్తే మదనపల్లి నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సురేంద్ర రెడ్డి,మల్లెల నరేంద్ర రెడ్డి, నాగరాజ పాల్గొన్నారు.

## తోట త్రిమూర్తులకు ఏడేళ్లు శిక్ష విధించాలి

**రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం అంకన్న**

కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్ దళితులకు శిరోముండనం కేసులో 27 ఏళ్లకుపైగా విచారణ సాగిన తర్వాత విశాఖ ఎస్సీ, ఎస్టీ కోర్టు నేరం చేసినట్లుగా నిర్ధారించి తీర్పు ఇచ్చిందని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం అంకన్న అన్నారు ఐదుగురు దళితులను హింసించి ఇద్దరికి శిరోముండనం చేశారని అన్నారు. 1996 డిసెంబర్ 29న ప్రస్తుత కోనసీమ జిల్లా రామచంద్రాపురం మండలం వెంకటాయపాలెంలో ఈ ఘటన చోటుచే సుకుందని చెప్పారు. ఈ కేసులో వైసిపి ఎమ్మెల్సీ, మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు నిందితుడిగా ఉన్నారని 28 ఏళ్లపాటు ఈ కేసు విచారణ కొనసాగగా.. 148 సార్లు వాయిదా పడిందని చెప్పారు ఈ కేసులో తోట త్రిమూర్తులు మూడు నెలలు జైలులో ఉండి వచ్చారని. అప్పటి నుంచీ కేసు కోర్టుల్లో నలుగుతూనే ఉందన్నారు గత ఏడేళ్లుగా విశాఖపట్నంలోని ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టు 18 నెలలు జైలు శిక్ష రెండు లక్షలు జరిమానావిధించిందని అన్నారు.ఈ సంఘటనలో దళితులకు న్యాయం చేయాలని ఇంత సుదీర్ఘ కాలం పాటు పట్టుదలగా పోరాడిన దళిత, ప్రజాస్వామిక విప్లవ శక్తుల పట్టుద లను పీడీఎస్‌యుగా అభినందిస్తోందన్నారు తోట త్రిమూర్తులకు విధించిన శిక్ష సరిపోదని రాష్ట్ర ప్రభుత్వం పై కోర్టుకి అప్పీలకు వెళ్లి ఏడు సంవత్సరాలకు పైగా శిక్షపడే విధంగా చూడాలని దళితులకు న్యాయం చేయాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న రాయచోటి పట్టణంలోని బుధవారం నాడు ప్రతిభ జూనియర్ కళాశాలలో సమావేశంలో వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిడియస్‌యు పట్టణ నాయకులు ప్రసాద్, వాసుదేవ నాయక్, జస్వంత్ రెడ్డి,పవన్ రెడ్డి,ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి

**ఉమ్మడి అభ్యర్థి సతీమణి కల్పనా రెడ్డి**



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్16: ములకలచెరువు మండలంలోని బురకాయల కోట గ్రామంలో బుధవారం తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీ మణి కల్పనా రెడ్డి, బిజెపి నాయకులు గోపాల్ రెడ్డి విస్తృతగా పర్య టించారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో రాబోయే ఎన్నికలు నేపథ్యంలో టీడీపీ ప్రవేశ పెట్టిన ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల్ని ప్రజలలోకి తీసుకెళ్లి వివ రిస్తూ దాసరిపల్లి జయచంద్రరెడ్డికి ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకా శం ఇవ్వాలని కోరారు. గ్రామంలో వున్న ప్రతి కార్యకర్త తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేసి టిడిపి ఉమ్మడి అభ్యర్థి జయచంద్ర రెడ్డికి సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సునీతమ్మ, ఎం.రమాదేవి, సుజాతమ్మ, మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధ, చిన్నికృష్ణ, జెసిబి సుధాకర్, మౌలా, కేశవులు, ఫజ్లులు ,టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం



యర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక టిడిపి కార్యాలయం నందు టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎన్డీఏ జమ్మలమడుగు అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. భూపేష్ రెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజక వర్గంలో జేఏఎస్ టాక్స్‌పై దృష్టి సారించారే తప్ప అభివృద్ధిపై దృష్టి సారించ లేదని అన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గం, కడప జిల్లా అభివృద్ధి చెందా లంటే ఎన్‌డి ఏ కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉం దని తెలిపారు. టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తెచ్చుకోవాలని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోనికి వస్తే తప్ప అభివృద్ధి జరగదని, చెత్తపై ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని బిజెపి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి కాదు - జలగరెడ్డి

**డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



వేంపల్లె మేజర్ న్యూస్: జలగ మనుషుల రక్తం పీల్చినట్లు జగన్ ప్రభుత్వం ధరలు, ఛార్జీలు, పన్నులు పెంచి ప్రజల రక్తం త్రాగు తోందని, అందుకు జగన్‌రెడ్డి తన పేరును జలగరెడ్డి, బాదుడు రెడ్డిగా మార్చుకుంటే సమంజ సంగా ఉంటుందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధరల వాత, ఛార్జీల మోత, పన్నుల వాత అన్న చందంగా జగన్ ప్రభుత్వం తయారైందన్నారు. మద్యం, ఇసుక, సిమెంటు, పెట్రోల్, డీజల్, నిత్యావసర సరుకుల ధరలు పెంచడం, ఆస్తిపన్ను తదితర పన్నులు పెంచడం, చెత్తపన్ను, ఆర్టీసీ, విద్యుత్ చార్జీల ధరలు తదితర వాటిని పెంచడం ద్వారా ఈ ఐదేళ్ల కాలంలో జగన్ ప్రభుత్వం ప్రజలపై రూ. 3 లక్షల కోట్లు అదనపు ఆర్థిక భారాన్ని మోపిందన్నారు. మట్టి ముంత ఇచ్చి వెండి చెంబు దొంగిలించి నట్లుందని ఎద్దేవా చేశారు. వైకాపా నిర్మించిన ఇళ్లు పిచ్చుక గూళ్ళతో సమా నమన్నారు. పులివెందుల పట్టణంలో 7079 ఇళ్లకు గాను కేవలం 310 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని, అందులో ఒకరు కూడా చేరలే దన్నారు. జగన్ పాలనకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి అని తులసిరెడ్డి ప్రశ్నించారు. నమ్మించి మోసగించడం జగన్ కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. అన్ని రంగాల, అన్ని వర్గాల వారిని జగన్ నమ్మించి మోసం చేశారని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ రాజ్యం - రాజన్న రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యమని తులసిరెడ్డి అన్నారు.

### శ్రీరామ నవమి వేడుకలు..

శ్రీరామ నవమి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శ్రీరాముడు సకల సద్గుణ రాముడని, సర్వప్రాణహితుడని, అందరికీ ఆదర్శప్రాయుడని తులసిరెడ్డి కొనియాడారు. సుబ్రమణ్యం, ధ్రువ, రామకృష్ణ, బాబు, నరసింహారెడ్డి, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, వినయ్, వేమయ్య, రామ్ రెడ్డి, రాఘవ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయం

**24న చంద్రబాబు, పవన్ బహిరంగ సభను జయప్రదం చేయండి**

**టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ దీపక్ రెడ్డి**



రాజంపేట, మేజర్ న్యూస్ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయమని టిడిపి జోనల్ కోఆర్డినేటర్ దీపక్ రెడ్డి తెలియజేశారు. బుధవారం ఆయన ఏ.బి చంద్రారెడ్డి గార్డెన్స్ నందు టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, అసెంబ్లీ అభ్యర్థి శుభవార్త సుబ్రహ్మణ్యంలతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపక్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ పత్రికలు, ప్రసార మాధ్యమాలు ఎన్డీఏ కూటమి భారీ విజయం సొంతం చేసుకోబోతున్నట్లు వెల్లడిస్తున్నాయని అన్నా రు. జాతీయ మీడియా నిర్వహించిన 11 సర్వేలు సైతం రెండు నుంచి ఏడు పార్లమెంట్ స్థానాలలో మాత్రమే వైసిపి దక్కించుకుంటుందని సర్వేలు చెబు తున్నాయని వివరించారు. రెండు నెలలుగా వైసిపి గ్రాఫ్ పూర్తిగా పడి పోతూ వస్తోందని తెలిపారు. వైసీపీ నేతలు జగన్‌రెడ్డికి తగిలిన గులక రాయితో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి అభ్యర్థులు అపారమైన ఆత్మవిశ్వాసంతో ఉన్నారని, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తమ పార్టీ 24 ఎంపీ స్థానాలలో విజయకేతనం ఎగుర వేయనున్నట్లు విశ్వా సంతో ఉన్నారని వివరించారు. రాజంపేట నియోజకవర్గంలో చమర్తి జగన్మో హన్ రాజు చేసిన సేవలు, పార్టీ కోసం ఆయన చేసిన త్యాగాలు అధిష్టానం గుర్తించిందని, కూటమి అధికారంలోకి రాగానే చమర్తికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మ ణ్యం ప్రజాదరణ కలిగిన వ్యక్తి అని, నియోజకవర్గంలో ఆయన భారీ మెజారిటీ తో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు రాక్షస పాలనను అంతముందించే సమయం ఆసన్నమైందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కూటమి అభ్యర్థుల విజయం కోసం కృషి చేయడం జరుగుతుందని వివరించారు. అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రచార సమయంలో టిడిపికి ప్రజలలో ఉన్న ఆదరణ స్పష్టమవుతోందని, ఎన్నికలలో ప్రజలు తనకు బ్రహ్మరథం పట్టడం ఖాయమని తెలిపారు. ఈనెల 24వ తేదీన తన నామినేషన్ ఘట్టానికి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పాల్గొంటున్నారని, ఈ సందర్భంగా రాజంపేటలో సాయంత్రం ఏర్పాటు చేయబోవు బహిరంగ సభకు అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి రూరల్ మండలాధ్యక్షులు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు పాల్గొన్నారు.

# కోదండ రామాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ శ్రీ రామనవమి పండగ సంద ర్భంగా పోరుమామిళ్ల మండలం చల్ల గిరిగెల గ్రామంలో వెలసిన కోదండ సీతా రాములయాన్ని బద్వేల్ శాసన సభ్యురాలు డా" సుధా ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి ఆయన సతీమణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శ్రీరామ నవమి పండుగ పర్వదినాన ప్రజలందరూ ఆయురారో గ్యాలతో సుఖ శాంతులతో ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వేలాదిమంది భక్తులు ఆలయాన్ని దర్శించు కోవడం జరిగింది. వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం కార్యక్రమా న్ని ఏర్పా టు చేశారు. కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ యువ నాయకు లు దేవసాని ఆదిత్యరెడ్డి, నియోజక ర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణా రెడ్డి, వైస్ ఎంపిపి సి. భాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, రాళ్లపల్లి నరసింహులు, సర్పంచ్ గురయ్యా, కృష్ణారెడ్డి, ఎంపీ టీసీలు, సర్పంచులు, జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఎలాంటి సంఘ టనలు జరగకుండా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, ఎస్సై మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందో బస్తును నిర్వహించారు.

## బ్రహ్మోత్సవాల్లో అన్న ప్రసాదాలు పంపిణీ : టిటిడి జెఇఒ

మేజర్ న్యూస్ ఒంటిమిట్ట..17 ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు తరలివచ్చే భక్తులకు టిటిడి ఆధ్వర్యంలో రుచికరమైన అన్న ప్రసాదాలు పంపిణీ చేస్తున్నట్లు టీటీడీ జేఈవో వీర బ్రహ్మం బుధవారం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ వేలాదిమంది భక్తులు బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు రావడం జరుగుతుందని వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిరంతరాయంగా రుచికరమైన ప్రసాద వితరణ, మజ్జిగ, మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపి ణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆలయంలో స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎండాకాలం కావడం చేత మజ్జిగ, మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందిస్తు న్నామన్నారు. ఎండ ఉక్కపోతను తట్టుకునేందుకు ఆలయం వెలుపల, లోపల ప్రాంతంలో జర్మనీ షెడ్లు, ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం రోజు ఉదయం 7:00 గంటలకు అల్పాహారం, 10:30 నుంచి 4:00 వరకు సాయంత్రం 6:30 నుంచి 7:30 వరకు అన్నము, సాం బారు, పచ్చడి, రసం, మజ్జిగ, బెల్లం పొంగలి, కర్రీ అందిస్తున్నామన్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా 50 మంది సేవకులు ఉంటారన్నారు.

## టిడిపి జనసేన నాయకులు వైసీపీలో చేరిక



చిట్వేలి మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా చిట్వేలి మండలం రోజురోజుకు వైసిపి ప్రచార కార్య క్రమం ముమ్మరంగా జరుగుతూ కార్యకర్తలను ఉత్తేజ పరుస్తూ అసంతృప్తులను పార్టీలో చేర్చుకుం టున్నారు తుమ్మచట్లపల్లి గ్రామా నికి చెందిన తిమ్మయ్య గారి పల్లి మాజీ ఎంపీటీసీ రంప జయరామయ్య గట్టుమీద పల్లి గ్రామానికి చెందిన తుపాకుల మనోహర్ వైఎస్ఆర్సిపి పార్టీలో ఎమ్మెల్యే కొరముట్ల సమక్షంలోచేరడం జరిగింది తుపాకుల మనో హర్ మాటా డుతూ జనసేన పార్టీ స్వతంత్రంగా పోటీ చేసి ఉంటే సంతోషంగా కార్యకర్తలు సపోర్ట్ చేసే వారిని ఉమ్మడి కూటమిగా ఏర్పాటు చేసుకుని కార్య కర్తల మనో భావాలను దెబ్బతీశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సర్పంచ్ బాలు ఆధ్వ ర్యంలో వైయస్సార్సీపీ పార్టీలో చేరడం జరిగింది మాజీ ఎంపీటీసీ జయ రామయ్య మాట్లాడుతూ కష్టపడి పనిచేసే నిజాయితీగా ఉండే కార్యకర్తలకు తెలుగుదేశంలో విలువ లేదని కొత్తగా వచ్చిన వారికి అందాలం ఎక్కిస్తున్నా రని జెండా మోసిన వారికి విలువ ఇవ్వడం లేదని బాధతో సంక్షేమ కార్య క్రమాల సృష్టికర్త జగన్‌కి ఆయన పార్టీకి మద్దతు ఇవ్వాలని వైఎస్ఆర్సిపిలో చేరాను అన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చెవు శ్రీని వాసులురెడ్డి ఎంపీపీ చంద్ర మలిశెట్టి వెంకటరమణ గుంటి వేదవ పాల్గొన్నారు

# నవమి వేడుకల్లో కొరముట్ల



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని ఓబన పల్లి లో శ్రీరామనవమిని పురస్కరించుకొని ఎమ్మెల్యే కొర ముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కల్యాణంలో ఆయన పాల్గొని స్వామివారి సేవకు పాత్రులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతి ఏటా శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని పలు దేవాలయాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి, నాగులు, వెంకటేశ్వర్లు, ధనుంజయ నాయుడు, వేమన వర్మ, డీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, నాగేశ్వర్ నాయుడు, శ్రీనాథ్, ఉపేంద్ర పాల్గొన్నారు.

# నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

## మదనపల్లి ఎన్నికల అధికారి సి. హరిప్రసాద్




మదనపల్లి మేజర్ న్యూస్ : ఈనెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు మదనపల్లి అసెంబ్లీ అభ్యర్థుల నామినేషన్లను స్వీకరించ నున్నట్లు ఎన్నికల అధికారి, ఆర్డిఓ సి. హరిప్రసాద్ తెలిపారు. బుధవా రం ఆయన ఛాంబర్లో జరిగిన స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం నుంచి అభ్యర్థుల నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఆదివారం మినహా మిగ పని దినాలలో పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించవచ్చునని తెలిపారు. నామి నేషన్ల సమయంలో అభ్యర్థితోపాటు నలుగురు ప్రతిపాదిత వ్యక్తులను అనుము తించబడడం జరుగుతుందన్నారు. కార్యాలయం నందు నామినేషన్లు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు స్వీకరించడం జరుగు తుందని, అందుకు అవసరమైన ఏర్పాట్లు అన్నీ ఏర్పాట్లు కూడా పూర్తి చేయ డం జరిగిందన్నారు. మూడు గంటల లోపు వచ్చే అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే స్వీకరించడం జరుగుతుందన్నారు, కావున పోటీ చేసే అభ్యర్థులు సమయపాలన తోపాటు తమకు సహకరించాలని కోరారు. ఇందుకు సబ్ కలెక్టర్ కార్యాలయం ఇరువైపులా100 మీటర్లు, 200 మీటర్లు నిషిద్ధ ప్రదేశా లుగా మార్కు చేయడం జరిగిందని ఇది అభ్యర్థులు గుర్తించి సహకరించా లన్నారు. నామినేషన్ల చివరి రోజు అయిన 25వ తారీఖున మధ్యాహ్నం 2.30 గంటల నుండి 3 గంటల వరకు తమ సిబ్బంది ద్వారా ప్రత్యేకంగా అనౌ న్స్మెంట్ కూడా చేయడం జరుగుతుందన్నారు. పోటీ చేసే అభ్యర్థులు ఫారం 26 తో పాటు ఆపిడ విట్స్, నామినేషన్ల పత్రాలు, నేర సంబంధిత కేసుల వివ రాలు అభ్యర్థులు తప్పక సమర్పించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ల ప్రక్రియ ను వీడియో ద్వారా రికార్డ్ చేయబడుతుందని తెలిపారు. పోటీ చేయు అభ్యర్థు లందరూ ప్రభుత్వ ఆదేశాలను పాటించి నామినేషన్లను వేయాలని కోరారు.

# వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరిక



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని పలు కుటుంబాలు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. బుధవారం ఆ పార్టీ పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు ధరించారు. ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తమ కుటుంబాలు టిడిపిలోకి చేరడం జరిగిందన్నారు. విజయ భాస్కర్ రెడ్డి, చౌడయ్య, బాబు, కమలాకర్, శ్రీనివాసులు, కార్తీక్, ఖలీల్ బాషా, ప్రకాశం, ప్రభుదానం, మోహన్, శివ తదితర కుటుంబాలతో పాటు 25 కుటుంబాలు టిడిపిలోకి చేరాయి. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ సీఎం కావాలని శ్రీవారికి ప్రత్యేక పూజలు

- వైసీపీ యువనాయకులు రాటకొండ నవీన్ వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : 2024 సార్వత్రిక ఎన్నికల్లో జగన్మో హన్ రెడ్డి మళ్లీ సీఎం కావాలంటూ మదనపల్లెకు చెందిన వైసీపీ యువ నేత రాటకొండ నవీన్ బుధవారం తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సీఎం కావడంతోపాటు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రాజంపేట ఎంపీగా,నిస్సార్ అహ్మద్ మదనపల్లె ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని ఆ దేవుడిని ప్రార్థించి నట్లు తెలిపారు. ముఖ్యంగా జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే పార్టీ విజయా నికి సోపానాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తప్పనిసరిగా వైసీపీ అధికా రంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఈనేపథ్యంలో ఎన్డీఏ కూటమి ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. కూటమిని చిత్తుచిత్తుగా ఓడిం చి జగన్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నారంటూ రాట కొండ నవీన్ స్పష్టం చేశారు.

# ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ శ్రీరామనవమి సందర్భంగా బుధ వారం స్థానిక కోనేటి కాలువ వీధిలో వెలసిన కోదండ రామ స్వామి దేవాలయంలో పోతుల వెంకటరమణ, పోతుల శ్రీనివా సులు ఆధ్వర్యంలో నిర్వహించిన సీతా రాముల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ముత్యాల తలంబ్రాలు సమర్పిం చారు. ముందుగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోడెం సందీప్, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక విజయనగరం వీధిలోని వారి స్వగృహం నుండి కోనేటి కాలువ వీధి నందు గల శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో ముత్యా ల తలంబ్రాలను సమర్పించిన ప్రొద్దుటూరు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే, మోడెం సందీప్ అంగరంగ వైభవంగా జరిగిన సీతారా ముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వరికూటి ఓబుళ రెడ్డి, నియోజకవర్గ వైయస్ఆర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వారసత్వ ప్రాంతాలతో పర్యాటక అభివృద్ధి

కడప కల్చరల్ మేజర్ న్యూస్: జిల్లాలోని వారసత్వ ప్రాంతాలలో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తే పర్యాటకంగా జిల్లా అభివృద్ధి చెందగలదని వైవీయూ పాలక మండలి సభ్యుడు, వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కడప నగరం మునిరావువీధిలోని రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ కార్యాల యం లో జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఒక్కసారి పెట్టుబడి తో జిల్లాకు ఆర్థికంగా సహాయపడగలిగే పర్యాటకరంగం పట్ల ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. వైవీయూ ఫైనార్ట్స్ విభాగం ప్రతినిధి డా. కోట మృత్యుంజయరావు మాట్లాడుతూ జిల్లాలో అపురూపమైన వారసత్వ సంపద ఉందని, వాటిని పర్యాటకంగా తీర్చిదిద్దగలిగితే ఆర్థికంగా జిల్లాకు సహాయకారిగా ఉండగలదన్నారు. జిల్లా నలుమూలల పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, సర్క్యూట్‌లుగా విభజించి కనీసం వారానికి ఒకమారు నామ మాత్రపు ఛార్జిలతో బస్సు ద్వారా పర్యటనలు ఏర్పాటు చేస్తే మంచి ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు. సంస్థ ప్యాట్రన్ పద్మప్రియ చంద్రారెడి మాట్లాడుతూ వారసత్వ సంపదను పర్యాటక సంపద దృష్టితో పరిశీలించాలని, ఈ రంగం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు ఉంటా యన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజు మాట్లాడుతూ జిల్లాలోని వార సత్వ ప్రాంతాలకు ప్రత్యేక యాత్రలు నిర్వహిస్తున్నామని, దీని ద్వారా ప్రజలకు ఆ ప్రాంతాల పట్ల అవగాహన కలుగుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని యాత్రలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సి.పి. బ్రౌన్ లైబ్రరీ జి. హరిభూషణ్‌రావు, యోవేవి లలిత కళల విభాగం సిహెచ్. వెంకటేశ్, గౌబ్బూరి కోటేశ్వరరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నామినేషన్ దాఖలకు పటిష్ట బందోబస్తు

### డిఎస్పి ప్రసాద్ రెడ్డి



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్ 17: తంబళ్లపల్లె నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ కార్యక్రమానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తు న్నట్లు మదనపల్లి డిఎస్పి ప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం డిఎస్పి ప్రసాద్ రెడ్డి, ములకలచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ తమ్మిశెట్టి మధు, ఎస్సై శివకుమార్ తంబళ్లపల్లె అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ వేసే తహసిల్దార్ కార్యా లయం పరిసరాలు పరిశీలించారు. పెద్దమండ్యం రహదారి నుండి మద్యం షాపు వరకు ఇటు ములకలచెరువు రహదారితో పాటు మదనపల్లి రహదా రులు పరిశీలించారు. ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా నామి నేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ప్రపోజల్ వ్యక్తితో పాటు ఇరువురిని మాత్రం లోపలికి అనుమతిస్తారని అభ్యర్థి వెంట వచ్చే జనాలు పోలీసులు నిర్దేశించిన స్థలానికి పరిమితం కావాలని పోలీసు ఆంక్షలు తప్పక పాటిం చాలని సూచించారు. నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ప్రజలు ఉద్రిక్తత లకు చోటివ్వ రాదని ప్రశాంతంగా ఎన్నికల నామి నేషన్ కార్యక్రమం జరిగేలా సహకరించాలని కోరారు. అనంతరం ఆయన ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర తో సమీక్ష జరిపి రేపటి నామినేషన్ కార్యక్రమాల వివరాలు, భద్రత ఏర్పాట్లపై చర్చించుకున్నారు.

## ప్రముఖ ఆయుర్వేదిక నిపుణులు తేలు మందు షరీఫ్ తెదేపాలో చేరిక



మైదుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పెద్ద మసీదు వీధిలో ఉన్నటువంటి ప్రముఖ ఆయుర్వేదిక నిపుణులు తేలుమందు షరీఫ్ వారి కుటుంబం ఈరోజు మాజీ టీటీడీ చైర్మన్ మైదుకూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా ఆయుర్వేదిక నిపుణులు షరీఫ్ మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గానికి పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపు ఎంతో చారిత్రాత్మక అవసరమని ఆయన గెలుపుకు తమ వంతు కృషిగా పనిచేస్తానని అన్ని విధాలుగా సుధాకర్ యాదవ్ గెలుపులో ప్రజలు ముందుకు వచ్చి ప్రజలు పుట్టా సుధాకర్ యాదవ్ ని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు పట్టణ అధ్యక్షులు దాసరి బాబు మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాయకులు "ఫర్ సేల్"

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: ఎన్నికలకు పట్టుమని నెల రోజులు కూడా లేదు. ఈసారి జరిగే ఎన్నికలు వైకాపా టీడీపీ పార్టీల తో పాటు జనసేన బిజెపి పార్టీలకు కూడా అత్యంత కీలకం. టిడిపి జనసేన బిజెపి పార్టీలు కూటమిగా బరిలోకి దిగుతుంటే, వైయస్ఆర్సీపీ పార్టీ ఒంటరిగా బరిలోకి దిగుతుంది. అయితే గెలుపు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న పార్టీలు నాలుగు ఓట్లు ఉన్న నాయకులను తమ వైపు తిప్పుకునేందుకు భారీగానే ఖర్చు పెట్టేందుకు సిద్ధమయ్యారని, ఒక్కొక్క నాయకుడికి ఒక్కొక్క రేటు కట్టి బేరం కుదిరితే వెంటనే కండువా మార్చేలా ప్రణాళికలు సిద్ధం చేసి చేరికలను ప్రోత్సహిస్తున్నారని, అన్ని పార్టీల్లోనూ ఇదే తంతు కొనసాగుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కౌన్సిలర్ స్థాయి నుండి, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామస్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు అనే తేడా లేకుండా వారి స్థాయిని బట్టి వారికి ఆఫర్లు ఇస్తూ తమ పార్టీలో చేర్చుకునేందుకు పెద్ద ఎత్తున పార్టీలు ఖర్చు చేస్తున్నాయి.కొందరు నాయకులు కూడా ఎన్నికల సీజన్ లో నాలుగు రాళ్లు వెనకేసుకునేందుకు ఎవరు తమకు మంచి రేటు ఇస్తారని ఎదురు చూస్తూ రాయబారాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం పార్టీ మారేందుకు ఒక్కో నాయకుడికి ఒక్కో రేటు కడుతూ వారిని పార్టీలో చేర్చుకుంటూ వారి ద్వారా ఓట్లు రాబట్టుకునేందుకు పార్టీలు ముమ్మరయత్నం చేస్తున్నాయి. మరి పార్టీలో చేరుతున్న నాయకుల వల్ల ఓట్లు వస్తాయా లేదో తెలియదు కానీ నోట్లు మాత్రం భారీగానే ఖర్చు అవుతున్నాయి. గత కొద్ది రోజుల నుండి ప్రధాన పార్టీలలో ఈ వలసల జోరు భారీగానే కొనసాగుతుంది. అయితే వీరి వల్ల ఎన్ని ఓట్లు ఆయా పార్టీలకు అదనంగా వస్తాయో తెలియదు కానీ ఎక్కడ చూసినా నాయకులు ఫర్ సేల్ అంటూ అంత డబ్బులు ఇచ్చి వారిని పార్టీలో చేర్చుకున్నారు అంటూ జోరుగా విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయాన్ని అపహాస్యం చేస్తున్నారని, నోట్లతో నాయకులకు గాలం వెయ్యొచ్చు కానీ ఓట్లు మాత్రం ఎవరు మంచి చేస్తే వారికి ప్రజలు వేస్తారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి బేరం కుదిరితే రాత్రికి రాత్రే కండువాలు మార్చేస్తూ కడప జిల్లా, అన్నమయ్య జిల్లాలో కొందరు నాయకులు కొత్త వరవడిని సృష్టిస్తున్నారు.

**పార్టీ మారేందుకు కాకమ్మ కథలు..**

అవతల పార్టీలతో ఒక ఒప్పందం ప్రకారం పార్టీ మారుతూ తాము పార్టీ ఎందుకు మారుతున్నామంటే నాయకులు చెబుతున్న కాకమ్మ కథలు విని ప్రజలు నవ్వుకుంటున్నారు. దాదాపు ఐదేళ్లుగా వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉండగా అదే పార్టీలో కొనసాగిన చాలామంది నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నారు. పార్టీ మారిన వారు చెబుతున్న సమాధానం ఏమిటంటే పార్టీలో తమకు అన్యాయం జరిగింది, తమకు సముచిత స్థానం ఇవ్వలేదు అంటూ చెబుతున్న మాటలు వింటే ఆశ్చర్యం కలగక మానదు. ఎందుకంటే ఐదేళ్లుగా ఆ పార్టీలో కొనసాగి పార్టీ మారిన తర్వాత వారు చెబుతున్న మాటలు ప్రజలకు మంచి హాస్యాన్ని పంచుతున్నాయి. టిడిపి నుండి వైసీపీ పార్టీలోకి వెళ్లిన వారు కూడా ఇదే విధంగా చెబుతుండడం చూస్తుంటే ధన రాజకీయం తప్ప ప్రజా రాజకీయం లేదని పలువురు ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు తిట్టుకున్న వ్యక్తులే నేడు చట్టా పట్టాలు వేసుకుని తిరుగుతూ ఒకే పార్టీకి ఓటు వేయమని అడుగుతున్నాను చూస్తుంటే ప్రజలు లో లోపల నవ్వుకుంటున్నారు. మరి కారణాలు ఏమైనా కానీ వలసల రాజకీయాలతో రాజకీయ పార్టీలకు మాత్రం ఒరిగేదేమీ ఉండదని ఫలితాల తర్వాత రాజకీయ పార్టీలకు అర్థమవుతుందని పలువురు తెలియజేస్తున్నారు.

**ఒక్కొక్కరికి ఒక్కో రేటు**

ఓటుకు నోటు పంచుతూ ప్రజల హక్కును డబ్బుతో సొంతం చేసుకుంటున్న పార్టీలకు, ఇతర నాయకులను కొనడంలో కూడా అంతే శ్రద్ధ వహిస్తున్నారు. ఒక్కొక్క నాయకుడికి ఒక్కొక్క రేటు కడుతూ మధ్యవర్తుల ద్వారా అనేక ఆఫర్లు ఇస్తూ పార్టీలోకి లాగేసుకుంటున్నారు. వాళ్ళ క్యాడర్ను బట్టి, వాళ్ళ పదవిని బట్టి, వాళ్లు వేయించ గల ఓట్లను బట్టి వీరి ధర మాత్రం లక్షల్లో పలుకుతుంది. మరి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి నాయకులను తమ పార్టీలోకి చేర్చుకుంటున్న పార్టీలు రేపు గెలిచిన తర్వాత ఆ డబ్బులను ప్రజల నుండి వసూలు చేయడం ఖాయమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఓటుకు వెయ్యి నుండి 2000 రూపాయలు ఇచ్చేందుకు సిద్ధమైన పార్టీలు వారిపై పెత్తనం చేసే నాయకులకు మాత్రం లక్షల రూపాయలు ఇస్తూ తమ పార్టీ కండువాలను కప్పేస్తున్నారు. వలస నాయకుల వలన ఓట్లు వలస వస్తాయో లేక ధనలక్ష్మి అలిగి వలస వెళ్లిపోతుందో తెలియదు కానీ గెలుపు కోసం రాజకీయ పార్టీలు చేస్తున్న జిమ్మిక్కులు మాత్రం ఎవరికి అంత చిక్కడం లేదు. నిన్నటి వరకు ఎదుటి పార్టీని తిట్టిన వ్యక్తులే మరుచ్చటి రోజు ఉదయం అదే పార్టీ కండువా కప్పుకుంటున్న తీరు చూస్తుంటే రాజకీయం ఏంటో ప్రజలకు ఇప్పుడిప్పుడే బాగా అర్థమవుతుంది. మొత్తానికి చూడాలి బలం కోసం ధనం ఖర్చుపెడితే మరి ఆ బలం విజయ బలం అవుతుందో లేక బలహీనతవుతుందో వేచి చూడాలి.

## రాములవారి కళ్యాణానికి తలంబ్రాలు తయారీ



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్: శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 22వ తేదీ సీతారామ కళ్యాణోత్సవానికి కావలసిన తలంబ్రాలను సేవకులు తయారు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తలంబ్రాల తయారీని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ కళ్యాణోత్సవానికి పసుపుతో కలిపిన తలంబ్రాలు భక్తిశ్రద్ధలతో సేవకులు తయారు చేస్తున్నారని అన్నారు. కళ్యాణోత్సవంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన తలంబ్రాలు ప్యాకెట్ల రూపంలో భద్రపరిచి భక్తులకు అందించేందుకు సేవకులు తయారు చేస్తున్నారన్నారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా తలంబ్రాలను కళ్యాణ వేదిక వద్దకు తీసుకురావడం జరిగింది. కళ్యాణం యొక్క తలంబ్రాలలో పసుపును వినియోగించేందుకు ఏప్రిల్ 13వ తేదీన పసుపు దంచే కార్యక్రమం నిర్వహించామన్నారు. కళ్యాణ వేదిక వద్ద ఉండే హాలులో బియ్యము, పసుపు, నెయ్యి కలగలిపి తలంబ్రాలు చేస్తున్నామన్నారు. తలంబ్రాలతోపాటు కంకణము, ముత్యం కలిపి ప్యాకెట్లలో పొందుపరుస్తున్నామన్నారు. కడప, అన్నమయ్య జిల్లాలతో పాటు కర్నూలు, తదితర ప్రాంతాల నుంచి రాష్ట్రాల నుంచి బ్రహ్మోత్సవాలలో 300 మంది సేవక భక్తులు పాల్గొని 1,20,000 తలంబ్రాల ప్యాకెట్లు తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపాడు.

## సీతారామ కళ్యాణం ఏర్పాట్ల పరిశీలించిన అధికారులు

ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్:ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో ఈనెల 22వ తేదీ టీటీడీ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణాన్ని నిర్వహించే పనుల పరిశీలన నిమిత్తం టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, కడప జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ ఒంటిమిట్టకు రావడం జరిగింది. ముందుగా వారు కళ్యాణ వేదిక వద్ద గుత్తేదారులు భక్తుల మౌలిక సౌకర్యార్థం చేపడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం అధికార సమావేశంలో మాట్లాడుతూ సీతారామ కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కలగజేసి టీటీడీ అధికారులు జిల్లా క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ కళ్యాణాన్ని దిగ్విజయం చేయాలన్నారు. గ్యాలరీలో ఉన్న భక్తులకు ఎటువంటి వసతులు కల్పించాలి అన్న అంశం పైన అధికారులతో చర్చించడం జరిగింది. జిల్లా ఎస్పీ సలహాలు సూచనలు పాటిస్తూ పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పటిష్ట భద్రత కల్పించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా వాహన పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లాస్థాయి ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసుకొని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కళ్యాణం రోజు ఆర్టీసీ బస్సులు ఒంటిమిట్టకు వచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. కళ్యాణ వేదిక వద్ద బారికెట్లు, అన్న ప్రసాద వితరణ, మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. క్యూలైన్లు, ఉచిత



వైద్య శిబిరాలు, అన్నప్రసాద కౌంటర్లు, మరుగుదొడ్లు, లైటింగ్, అదనపు పారిశుద్ధ సిబ్బంది అంశాలపై అధికారులకు సూచనలిస్తూ చర్చించడం జరిగింది. అంతకుముందు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ఒంటిమిట్టలోని టీటీడీ పరిపాలన భవనంలో మరిన్ని కొత్త విషయాలపై టీటీడీ, కడప జిల్లా క్షేత్రస్థాయి అధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కడప జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అదనపు ఎస్పీ వెంకట రాముడు, సీఈవో షణ్ముఖ కుమార్, ఈ నాగేశ్వరరావు, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బాలిరెడ్డి, ఆలయ డిప్యూటీఈవో నటేష్ బాబు, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ

### టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం

ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు తరలివచ్చే భక్తులకు టిటిడి ఆధ్వర్యంలో రుచికరమైన అన్న ప్రసాదాలు పంపిణీ చేస్తున్నట్లు టీటీడీ జేఈవో వీర బ్రహ్మం బుధవారం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేలాదిమంది భక్తులు బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు రావడం జరుగుతుందని వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిరంతరాయంగా రుచికరమైన ప్రసాద వితరణ, మజ్జిగ ,మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆలయంలో స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎండాకాలం కావడం చేత మజ్జిగ, మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందిస్తున్నామన్నారు. ఎండ ఉక్కపోతను తట్టుకునేందుకు ఆలయం వెలుపల, లోపల ప్రాంతంలో జర్మనీ షెడ్లు, ఎయిర్ కూలర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజు ఉదయం 7:00 గంటలకు అల్పాహారం, 10:30 నుంచి 4:00 వరకు సాయంత్రం 6:30 నుంచి 7:30 వరకు అన్నము, సాంబారు, పచ్చడి, రసం ,మజ్జిగ ,బెల్లం పొంగలి, కర్రీ అందిస్తున్నామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా 50 మంది సేవకులు ఉంటారన్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ సంవత్సరం ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవ పేతంగా టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశాడు.

## టిడిపి నుంచి వైసీపీలోకి 100 కుటుంబాల చేరిక

చెన్నూరు మేజర్‌న్యూస్ : మండలంలోని చెన్నూరు కొత్తరోడ్డు సమీపంలో సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 70 కుటుంబాలు టిడిపిని వీడి కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి సమక్షంలో వైసీపీలోకి పలు కుటుంబాలు చేరారు.అలాగే చెన్నూరు మైనార్టీ కాలనీలో మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో దాదాపు 30 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీ లోకి చేరారు.వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ఎక్కడికి వెళ్లిన వైఎస్ఆర్ సీపీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు.సంక్షేమ పథకాలు అమలులో ఎక్కడ కూడా కులమతాలకు,పార్టీలకు తావు లేకుండా అర్హులు అయితే చాలు ప్రతి ఒక్కరికి వారి



బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. సంక్షేమ కొనసాగాలంటే జగనే రావాలని ప్రజలకు చెప్పారు.పార్టీలో చేరిన వారందరూ కూడా పార్టీ విధి విధానాలు నచ్చి పార్టీలో చేరుతున్నారన్నారు.ఈ కార్యక్రమాల్లో మండల వైసీపీ నాయకులు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# నేడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి నామినేషన్

## ఎంపీపీ గాలివీటి రాజంద్రనాథ్‌రెడ్డి

వీరబల్లి, మేజర్ న్యూస్: నేడు రాజంపేట ఆర్డిఓ కార్యాలయంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి నామినేషన్ వేయనున్నారనీ, మండలంలోని ప్రజలందరూ నామినేషన్ కార్యక్రమానికి తరలి రావాలని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన, మాజీ ఎంపీపీ గాలివీటి విజయ భాస్కర్ రెడ్డి నియోజకవర్గ వైసిపి నాయకుడు గాలివీటి విజయసాగర్ రెడ్డిలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ సందర్భం గా మండల నలుమూలల నుండి నాయకులు కార్యకర్తలు ప్రజలు పత్రిక విలేక రులు ఉదయం 6 గంటలకే బయలుదేరి రాజంపేటకు రావాలని తెలి పారు. రాజంపేటలోని ఎల్లమ్మ తల్లి దేవస్థానం నుండి ఉదయం 9 గంటలకు పాద యాత్ర ద్వారా బయలుదేరి 10.30 గంటలకు స్థానిక ఆర్డిఓ కార్యా లయం చేరుకుంటారన్నారు. అనంతరం నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేస్తారని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్త లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# రాములోరికి ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: శ్రీరామనవమి పురస్క రించుకొని బుధవారం పులివెం దుల పట్టణంలోని నగరిగుట్టలో వెలసియున్న శ్రీ కోదండ రామ స్వామి దేవాలయంలో బుధవారం కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అంతకుముందు ఆల య అర్చకులు ఎంపీ అవినాష్ రెడ్డికి పూర్ణకుంభముతో స్వాగతం పలుకుతూ దేవాల యంలోనికి తీసుకొని వెళ్లారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండల వైకాపా ఇన్చార్జి వైయస్ మదనమోహన్ రెడ్డి, లింగాల మండల వైకాపా ఇన్చార్జి వైయస్ రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి లతోపాటు వైకాపా ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

## ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య విశ్వనాథ్ నాయక్



సుండుపల్లి మేజర్ న్యూస్ రాజంపేట నియోజకవర్గ ప్రజ లారా కంకి కొడవలికి ఓటు వేసి అతి సామాన్యుడిని గెలిపించండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తానని ఇండియా కూట మి సిపిఐ శాసనసభ అభ్యర్థి బుక్కే విశ్వనాథ నాయక్ సుండుపల్లెలో మాచిరెడ్డిగారి పల్లి గ్రామ పంచాయతీ లో ఎన్నికల ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. పించ ప్రాజెక్టు తెగి పోయిన సందర్భంలో భారత కమ్యూనిస్టు పార్టీ రెండు రోజుల పాదయాత్ర పోరాట ఫలితంగానే పించా ప్రాజెక్టుకు నిధులు మంజూరయ్యాయని గుర్తు చేశారు. దశాబ్దాల కాలంగా ఎన్ని ప్రభుత్వాలు మారిన రాజంపేట నియోజక వర్గ సమస్యలు పరిష్కారం కాలేదని ఇప్పటికీ గ్రామాలలో గుప్పెడు మంచినీళు లేక అల్లాడుతున్నారని.. కమ్యూని స్టులను చట్టసభలకు పంపిస్తే ప్రభుత్వం మెడలు వంచి రాజీలేని ఉద్యమం చేస్తామని ఒక్కసారి కంకి కొడవలికి ఓటు వేసి కమ్యూనిస్టులను చట్టసభలకు పంపించా లని విజ్ఞప్తి చేశారు. సుండుపల్లె మండలంలో రైతులకు శీతల గిడ్డంగులు ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకుం టానని తెలిపారు.

# బీసీ కాలనీలో శంఖారావం కార్యక్రమం



మండలంలోని బీసీ కాలనీలో పుట్ట సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మైనారిటీ నాయకులు సిద్ధా రం కదిరుల ఆధ్వర్యంలో బుధ వారం నాడు శంఖా రావం కార్య క్రమం నిర్వహించారు. సిద్ధారం కదిరుల్ల టిడిపి నాయకులు ముస్లిం మహిళలలు, కార్యకర్తలతో కలిసి విస్తృ తంగా ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తా రని అన్నారు. రాష్ట్రం టిడిపితోనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్య క్రమంలో జాఫర్, అబ్దుల్లా, హర్షద్, గౌస్లాజం, జలీల్, హనీఫ్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మహిళలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కొరముట్లకు ప్రజలు బ్రహ్మరథం



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాజుగుంట గ్రామ పంచాయతీలోని రాజుగుంట గ్రామంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివా సులు అధ్యక్షతన ప్రచార కార్యక్రమం ముమ్మరంగా జరిగింది వైసీపీ మండల కన్వీనర్ చెవి శ్రీనివాసులురెడ్డి సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు రాజుకుంట గ్రామ ప్రజలు స్థానిక నాయకులు వారికి పూల వర్షం కురిపిస్తూ అఖండ స్వాగతం పలకడం జరి గింది వైసీపీ నాయకులు ప్రతి గడపగడపకు వెళ్లి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ 2024వ సంవత్సరంలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ఆశీర్వదించండి అని వారి కోరారు. ఎమ్మెల్యే కొరముట్ల జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో చిట్వేలి ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మలిసెట్టి వెంకటరమణ వైఎస్ ఆర్‌సిపి ఎస్‌సి ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగం లక్ష్మీకర్ స్టేట్ డైరెక్టర్ గుంటి వేదవ్యాస్ ఎం పీపీ చంద్ర రాజుకుంట సచి వాలయ కన్వీనర్ కనకరాజా మాజీ సర్పంచ్ ఎ ఆర్ కిషోర్‌కుమార్ హజరత్ రెడ్డి నవీన్పోల పల్లి సర్పంచ్ చంద్రశేఖర్ రాజు తిమ్మా యపాలెం సర్పంచ్ బాలు రాజుగుంట స్థానిక యువనాయకులు లోకేష్ తేజ చెర్లోపల్లి సర్పంచ్ ఈశ్వరయ్య వైసీపీ నాయకులు లింగం పద్మాకర్ అగ్ర హారం సచివాలయ కన్వీనర్ రాముడు పోలోపల్లి సుధాకర్ చిట్వేలి మం డల వైసీపీ యువ నాయకుడు భాస్కర్ రెడ్డి, నాగరాజా పాల్గొన్నారు

# అభివృద్ధి కోసం రాష్ట్ర కాంగ్రెస్‌ను గెలిపించండి

## ఇంటింటి ప్రచారంలో ఎన్.డి విజయ జ్యోతి



బద్వేలు మేజర్ న్యూస్: ఇంటింటి ప్రచారంలో విజయ జ్యోతి. బద్వేలు సుమిత్రనగర్ లోని ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్య ర్థి ఎన్ డి విజయ జ్యోతి ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ఒక్కసారి ఎమ్మెల్యేగా విజయజ్యోతిని ఎంపీగా షర్మిలారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా కల్పిస్తుందన్నారు. వికలాంగులకు 6000 రూపాయలు వితంతువు లకు వృద్ధాప్యులకు 4000 రూపాయలు ప్రతినెల ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇస్తుందన్నారు రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ ఇండ్లు లేని పేద కుటుంబాలకు 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరుగుతుందన్నారు ఇవన్నీ జరగాలం టే కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి వేయించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో బద్వేల్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మహ బూబ్ బాషా, పగడాల నరసింహ, బండి జకరయ్య, సుధాకర్ రెడ్డి, సుధాకర్, ప్రసన్న కుమార్, కమలాకర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల రథసారథి జగన్మోహన్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని , సంక్షేమ పథకాల రథసారథి అయిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్య మంత్రిగా చేసుకోవాలని వైయస్సా ర్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి , మాజీ ఎమ్మెల్యే రెడ్డప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు గడికోట సుదీప్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దప్పేపల్లి గ్రామంలోనీ మేడిమాకుల గుంత, రెడ్డివారిపల్లె, గొల్లపల్లి, జాంద్రపల్లి, కొత్తపల్లె, తుర్కపల్లి ఎస్సీ కాలనీ, డి రామాపురం, గల్లావండ్లపల్లె లో స్థానిక ప్రజాప్రతినిదులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాజంపేట వైయస్సార్సీపి ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథు రెడ్డి, రాయచోటి వైఎస్‌ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని మరోమారు జగనన్నను ముఖ్యమంత్రి గా చేసుకోవాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీ మిథున్ రెడ్డి , ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆయన కోరారు. అనంతరం వైఎస్‌ఆర్సిపి సీనియర్ నాయ కులు గడికోట సుదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతు ప్రభుత్వం మళ్లీ రావాలంటే జగనన్ననే మళ్లీ గెలిపించుకోవాలని అన్నారు. అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూశ్రీకాంత్ రెడ్డి అని భారీ మెజార్టీతో శ్రీకాంత్ రెడ్డి ని గెలిపించుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని అన్నారు. మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, ఉమాపతి రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ప్రభుత్వం వైఎస్‌ఆర్సిపి నేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సిపి పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో నంద్యాల వరద



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థు లను గెలిపించాలని అభ్యర్థించారు. స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ టప్పా మహబూబ్ బాషా అంజు మన్ కమిటీ అధ్యక్షుడు బొల్లవరం మహబూబ్ బాషా వశివుల్లా ఇలి యాస్ గఫార్ షామీర్ బాషా ఆర్మీ ఖాదిర్ రఫిక్ యస్ యం బాషా బాలాజీ శ్రీను పుల్లయ్య భాషా హబిబుర్ రసూల్ వెంకట్ వలీవుల్లా సనావుల్లా రఫి పాల్గొ న్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సి పల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, రాష్ట్ర కార్య నిర్వ హణా కార్యదర్శి సానావిజయభాస్కర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇవీసుధాకర్ రెడ్డి, దేవగుడి వేణుగోపాల్ రెడ్డి, నాయకులు నల్లబోతుల నాగరాజు పాల్గొన్నారు.

# రోశన్న విజయాన్ని ఎవరూ ఆపలేరు

## భవనాసి ఈశ్వర రెడ్డి



కలసపాడు: మేజర్ న్యూస్: జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో బిజెపి టిడిపి జనసేన కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రత్యేక కృషి చేయాలని ఉమ్మడి జిల్లా కో–ఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన కలసపాడులో జనసేన నాయకుల కార్యకర్తలతో సమా వేశం నిర్వహించారు అనంతరం మండలంలోని పలు గ్రామాలలో జనసేన కార్యకర్తలు ప్రణాళిక ప్రకారం పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం కలసపాడు మండల జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గం నందు అన్ని మండలాల్లో జనసైనికులు

బద్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో బీజేపీ టీడీపీ జనసేనా పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొజ్జా రోశాన్న గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని కోరారు. బాటలో ముందున్నారని జనసేన ఉమ్మడి కడప జిల్లా కో ఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్ పేర్కొన్నారు. బుదవారం కలసపాడు లో జనసేన మండల కమిటీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి బృందం బీజేపీ టీడీపీ జనసేన కూటమి అభ్యర్థి బొజ్జా రోశాన్నా విజయమే లక్ష్యంగా సమన్వయ కమిటీ బృందం కృషిచేయాలని ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్ తెలియజేశారు. బద్వేలు నియోజక వర్గంలో ఉన్న అన్ని మండలాల పరిధిలోని ఓటర్లు ను చైతన్య వంతం చేయడం తో పాటు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వైసిపి అభ్యర్థుల గెలుపే లక్ష్యం

## - నూర్‌బాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎస్ బాజి



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా వైఎస్‌ఆర్సిపి అభ్యర్థులు గెలిచే లక్ష్యంగా నూర్ బాషా సంక్షేమ సంఘం పనిచేస్తుందని సంఘం రాష్ట్ర అధ్య క్షులు ఎస్.ఎస్.బాజి పేర్కొన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా, మదనపల్లి నియోజకవర్గంలో ఆయన అధ్యక్షతన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.ఖాదర వల్లి ఆధ్వర్యంలో ఎంఎల్ఏ అభ్యర్థి నిసార్ అహ్మదుకి మద్దతుగా నూర్ బాషా ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్‌ఆర్సీపీకి మద్దతుగా ఇంటింటికీ తిరిగి ఎంపీ,ఎంఎల్ఏ అభ్యర్థులను గెలిపించుకొని మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసు కోవా లని కోరారు. రాష్ట్రంలో దూదేకుల నూర్ బాషాలను గుర్తించిన ఏకైక వ్యక్తి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి,మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయ కులు యాసన్, రాష్ట్ర యువత అధ్యక్షులు మట్టిపాటి బాషా, సంఘ నాయ కులు షఫీవుల్లా, షఫీ, అష్రఫ్, పశ్చిమగోదావరి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ నసీరుద్దీన్, ఖాజా పీర్, మహబూబ్ పీర్, బాలాజీ, కలందర్ మరియు నూర్ బాషా సోదరులు,కమాల్ బాషా, ముజీబ్,మిలాన్ ఫంక్షన్ హాల్ షంషీర్,ఇడ్లీ బాషా,రియల్ ఎస్టేట్ ఖాజా పీర్ పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి



సమన్వయం చేసుకొని కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి లోటు పాటు లేకుండా చూసుకుంటామన్నారు. అనంతరం కంకణ బట్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ ద్వరోహణ కార్యక్రమంలో గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొని వచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, నెత్రోన్మిళనం నిర్వహించి ధ్వజస్తంభానికి నవ కలిశ అభిషేకం, రాగతాల నివేదన ద్వారా ఇంద్రాది దేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను మంత్ర పూర్వ ప్రకారంగా బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్లు తెలియజేశారు. పండితులు చతుర్వేద పారాయణం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఈ నాగేశ్వరరావు, ఎస్సీ జగదీశ్వర్ రెడ్డి, ఆలయ డిప్యూటీవో నటేష్ బాబు, బాల్రెడ్డి, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరము ఆలయానికి వచ్చిన భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

# రిమ్స్ హాస్పిటల్‌లో అన్నదానం



కడప రూరల్ మేజర్ న్యూస్: మహారాజ కేటరింగ్ ద్వారా డిఎస్ ఆర్ కల్యాణపంటపంలో సేకరించిన మిగిలిన ఆహారాన్ని బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ లిటరసీ డెవలప్‌మెంట్ సొసైటీ రిమ్స్ హాస్పిటల్ లోని రోగి సహాయకులకు అన్నదానం చేయటం జరిగినది. బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ లిటరసీ డెవలప్‌మెంట్ సొసైటీ ఇటువంటి మిగిలిన ఆహారాన్ని సేకరించి అవసరమైన వారికి అందచేయటం 2017 నుండి చేయటం జరుగుతున్నది. 2018 నుండి బి.సి.ఎల్‌డి సొసైటీ ఓల్డ్ రిమ్స్‌లో ఆదరణ నిరాశ్రయుల వసతి గృహం నిర్వహిస్తూ, ఇతర సమయాల్లో కళ్యాణమండపాలు, ఇండ్లలో జరిగిన కార్యక్రమాలలో మిగిలిన ఆహారాన్ని సేకరించి తమ స్వంత వాహనం ద్వారా అవసరమైన వారికి ఆహారం అందచేయటం జరుగుతున్నది. బ్యాక్ వర్డ్ కమ్యూనిటీ లిటరసీ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ విజయబాబు మాట్లాడుతూ తమ ఇండ్లలో ఇతర చోట్ల మిగిలిన ఆహారం పడవేయకుండా తమకు ఫోన్ చేస్తే ఆ ఆహారాన్ని సేకరించి ఆకలితో ఉన్న ఎంతోమంది ఆకలి తిరుస్తున్నామని తెలిపారు. ఆహారం లేక ఎంతోమంది చనిపోతున్నారని, మిగిలిన ఆహారాన్ని వృధా చేయకుండా తమకు తెలపాలని చెప్పారు. రిమ్స్ హాస్పిటల్‌లో సుమారు 235 మందికి ఆహారం అందచేయటం జరిగిందని తెలిపారు.

# మాధవరాయ స్వామి యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు టౌన్ ప్రొద్దుటూరు రోడ్డులో శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్బముగా వారు ఎండలు అధికంగా ఉండడం వలన చల్లని తాగు నీరు ప్రజలకు అందించాలన్న ఉద్దేశ్యం తో ఏర్పాటు చేశామన్నారు. శ్రీరామ నవమి పండగ సందర్భంగా చలివేంద్రం ప్రారంభం అనంతరం పానకం, వడపప్పు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సునీల్. సత్య. చిన్ని.చంటి. సిద్ధయ్య. నాగేంద్ర. అంజి. కిషోర్.మరియుమాధవరాయ స్వామి యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అక్కడంతా గప్ చుప్..!

మొదటిపేజీ తరువాయి

ఆయా మండలాలలో కార్యక్రమాలు నిర్వహిస్తే ఎవరు ఏ విధంగా వ్యవహరిస్తారో తెలియక ఇక్కడ పార్టీల కార్యక్రమాలను వాయిదా వేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం, పార్టీ కార్యక్రమాలపై అంతగా ఆసక్తి చూపకపోవడంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో పోలింగ్ దగ్గర పడుతున్న ఈ మండలాలలో పార్టీలు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేయలేకపోతున్నాయనీ పలు పార్టీల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరి గెలుపోటములు నిర్ణయించే ఈ రెండు మండలాలలో ఉన్న బాలారిష్టాలను దాటుకొని పార్టీలు ఎప్పుడు ప్రచారం మొదలుపెడతాయో, ఎప్పుడు నాయకులను సమన్వయపరచుకొని, ప్రజల మనసులను గెలుచుకుని ముందుకు వెళ్తాయో తెలియదు కానీ కీలకమైన మండలాలలో మాత్రం ఎన్నికల సందడి కనిపించడం లేదు. మరి చూడాలి గప్ చుప్ రాజకీయాలు ఎన్నాళ్లు కొనసాగిస్తారో, ఎవరికి అదృష్టం వరిస్తుందో వేచి చూడాలి మరి..

# అగ్నిమాపక వారోత్సవాలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : అగ్నిమాపక వారోత్సవాల్లో నాలుగవ రోజు కేంద్రాధికారి కె.పి.వెంకటరమణా ఆధ్వర్యంలో మైదుకూరు అగ్నిమాపక కేంద్రం నుండి బయలుదేరి నంద్యాల రోడ్డులో ఉన్న శ్రీ సిరి ఫ్యూయర్ ఫిల్లింగ్ స్టేషన్‌కు చేరుకొని కరపత్రములు పంచి అగ్ని ప్రమాదంలో జరిగినప్పుడు ఏ విధంగా ఆర్పాలని ప్రయోగపూర్వకంగా చూపించడం జరిగింది. అక్కడ పని చేస్తున్న సిబ్బందికి ఎగ్జాస్టిర్‌ఏ విధంగా ఆపరేట్ చేయాలో చూపించారు. ఏదైనా అగ్ని ప్రమాదము జరిగినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 101 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మేనేజర్ జె.ఓబుల్ రెడ్డి, అక్కడ పని చేస్తున్న సిబ్బంది, ప్రజలు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# బిఫాం తీసుకున్న ఉమ్మడి అభ్యర్థి అరవ శ్రీధర్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కోడూరు జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ బుధవారం బి ఫామ్ అందుకున్నారు ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పార్టీ అభ్యర్థుల చేత ప్రమాణం చేయించారు అనంతరం అభ్యర్థులందరూ విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు

# తమ్ముని్న తుపాకితో కాల్చిన అన్న



మదనపల్లి, మేజర్‌న్యూస్ : ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని గుర్రంకొండ మండలం, తుమ్మల గొందిలో భూ వివాదం తలెత్తి తమ్ముని్న అన్న తుపాకీతో కాల్చి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. మంగళవారం రాత్రి తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని తుమ్మల గొంది హరిజనవాడలో కాపురం ఉంటున్న బాల పోగు విశ్వనాథ (45)కు అతని అన్న బాల పోగు జయప్పకు కొంత కాలంగా భూ వివాదమై గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రాత్రి ఆటో నడుపుకుని ఇంటికి వచ్చిన విశ్వనాథపై అన్న జయప్ప తుపాకీ తీసుకుని వచ్చి గురిపెట్టి కాల్చి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని కుటుంబీకులు గుర్రంకొండ 108 సిబ్బంది ఉమాపతి, శ్రీధర్ రెడ్డిలు చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు మెరుగైన వైద్యం అందించినప్పటికీ అతని పరిస్థితి మరింత. డాక్టర్లు తిరుప

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

## జిల్లా అధ్యక్షుడు సి.తిరుపాల్



కడప సిటి, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని, ఆశయాలను కొనసాగిస్తామని కొత్త గా ఎన్నికైన మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు చెవుల తిరుపాల్ అన్నారు. బుధవారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు నేడు తమ జాతి సమాజంలో స్వేచ్ఛగా,గౌరవంగా ఉందంటే అది మహానుభావుడు అంబేద్కర్ చలువేనని చెప్పారు ఇప్పటికీ కొన్ని చోట్ల తమ వివక్షతకు గురౌంతోని చెప్పారు గత కొన్ని దశాబ్దాలుగా దళితులు అంటరాని వారిగా వివక్షను ఎదుర్కొంటున్నారని చెప్పారు. తమ మాలల అభివృద్ధి కోసం ఏ త్యాగానికైనా సిద్ధమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ కూడు, గూడు గుడ్డ కోసమే పోరాటం జరుగుతోందని, రాజకీయంగా, సామాజికంగా ఎదిగినపుడే నిజమైన అభివృద్ధి అన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉబ్బరపు సురేష్ మాట్లాడుతూ బావితరాలు భవిష్యత్తు కోసం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామని చెప్పారు కుల వివక్ష నిర్మూలన కోసం ఉద్యమిస్తామని అన్నారు జిల్లాలోని మాలలకు ఏ సమస్య వచ్చినా తాము ముందుండి పోరాడి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త మాను సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి మెల్ల రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులుగా అవిశ శ్రీనివాసులు, బిర్రు చెన్నయ్య, గొంగడి కిశోర్, జిల్లా సలహాల దారులుగా కట్టుబడి ప్రకాశం,ఐతా బాబు,శిరి వెల్ల ప్రసాద్, జిల్లా కార్యదర్శులుగా శీలం రాజు, పులిమి రాజశేఖర్,లింగ దారి ఏసురత్నం, చిన్నత్తి విజయకుమార్, జిల్లా మీడియా ప్రతినిధిగా శీలం ఆనంద్, జిల్లా యూత్ అధ్యక్షులుగా తీట్ల చిట్టి బాబు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులుగా రామక్క, సునీల్‌ను ఎన్నుకున్నారు. ఇందులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మాలలు తదితరులు పాల్గొన్నారు.

# డుగులను బలి పశువులు చేస్తున్న సిఎం




రాయచోటి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన స్వార్థ రాజకీయాల కోసం కోడి కత్తి డ్రామాలు తలపించే విధంగా గులక రాయి డ్రామాలు ఆడుతున్నాడని పోలీసుల అక్రమంగా అదుపులోకి తీసుకున్న వడ్డెర యువకులను తక్షణ విడుదల చేయాలని అన్నమయ్య జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. బుధవారం సాయంత్రం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గులకరాయి డ్రామాకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఓ.పి.డి.ఆర్. రాష్ట్ర సహాయ కార్యదర్శి టి ఈశ్వర్, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ వడ్డెర కులానికి చెందిన సతీష్ తోపాటు మరికొంతమందినీ పోలీసులు అదుపులోకి తీసుకొని చిత్రహింసలకు గురి చేస్తూ బలవంతంగా చెయ్యని నేరాన్ని ఒప్పిస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. మైనర్లు అయిన వడ్డెర పిల్లలకు ముఖ్యమంత్రి స్థాయి జగన్మోహన్ రెడ్డి పై కక్షగట్టి గులకరా విసరాల్సిన అవసరం ఏమిటని వారు ప్రశ్నించారు . అప్పులు కుప్పలు చేసి ప్రజలకు బిస్కెట్లు వేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి అభివృద్ధి మాటలు మరిచిపోయిన ముఖ్యమంత్రి సానుభూతి డ్రామాలతో అధికారంలోకి రావాలని చూస్తున్నాడని అందులో భాగంగానే గులకరాయి డ్రామా ఆడుతున్నాడని వారు విమర్శించారు. మాఫియాలకు అడ్డాగా మార్చి రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రి పీఠం దక్కించుకోవాలని అడ్డదారుల్లో సానుభూతి పొందాలని వారు విమర్శించారు. 2019లో కోడి కత్తి శీనును బలి చేసి ఐదు సంవత్సరాలు పాటు బెయిల్ రాకుండా చేసి క్షమించడానికి నేరం చేశాడని ఇప్పుడు మళ్లీ గులకరాయి డ్రామాలు ఆడుతూ అమాయకులైన వడ్డెర యువకులను బలి చేయాలని చూస్తున్నాడని ఈ రకమైన చర్యలను రాష్ట్ర ప్రజలు క్షమించాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి డి. నాగముని, ఏపీవడ్డెర విద్యావంతుల వేదిక నాయకులు జీవానందం, చంద్రశేఖర్ మారుతి రజక సంఘం నాయకులు రమేష్ శ్రీనివాసులు కుంచపు రెడ్డయ్య రామకృష్ణ ,దేవరాజులు పల్లపు శీను, పామయ్య కురపోతుల రెడ్డప్పలు పాల్గొన్నారు.

## సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ అనుమానస్పద మృతి



మదనపల్లి మేజర్‌న్యూస్ :మదనపల్లి స్పెషల్ సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం బుధవారం కలకలం రేపింది. చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం, ముత్తుకూరుకు చెందిన మొగిలప్ప (67)ను స్థానిక పోలీసులు నాటు సారా కేసులో మంగళవారం సాయంత్రం అరస్ట్ చేశారు. నిందితున్ని తీసుకొచ్చి పోలీసులు మదనపల్లి స్పెషల్ సబ్ జైల్లో రిమాండ్ చేశారు. సబ్ జైల్ బ్యారక్ లో ఉంటున్న మొగిలప్ప బుధవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో చనిపోయి ఉండడాన్ని గుర్తించిన సహచర ఖైదీలు వెంటనే జైలర్లుకు చెప్పారు. వారు అప్రమత్తమై మొగిలప్పను మదనపల్లి జిల్లా ఆస్పత్రి అత్యవసర విభాగానికి తరలించారు. పరీక్షించిన అత్యవసర విభాగం డాక్టర్లు అతను అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు. పోలీసులు కొట్టడం వలన చనిపోయాడని మృతిని కుటుంబ సభ్యులు మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రి వద్ద బుధవారం ఉదయం నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు యమల సుదర్శన్, నాయకులు గుండా మనోహర్ తదితరులు హాజరై మృతుని కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 20 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలీసులపై వెంటనే చర్యలు తీసుకుని వారిని ఉద్యోగం నుంచి తొలగించాలన్నారు. అలాగే సబ్ జైలు సూపర్నెంట్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మొగిలప్ప మృతిపై మదనపల్లి ఆర్డీవో హరిప్రసాద్ మెజిస్టీరియల్ విచారణ నిర్వహించారు. తహసిల్దార్ రమాదేవి సమక్షంలో మదనపల్లి స్పెషల్ సబ్ జైల్లో మృతి చెందిన మొగిలిప్ప మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రిలోని మార్చరీలో పరిశీలించారు. సిఐఎస్ఐలను ఆదేశించి పోస్టుమార్టం వీడియో తీస్తూ చేయాలని సూచించారు పోస్టుమార్టం నివేదిక ఆధారంగా మొగిలప్ప ఎలా మృతి చెందాడు నిర్ధారిస్తామని చెప్పారు. పంచనామ సమయంలో తమకు ఎలాంటి అనుమానాలు ఉన్న మృతిని కుటుంబీకులు కుల సంఘాల నేతలు ఇచ్చే ఫిర్యాదును పరిగణలోకి తీసుకుంటామన్నారు. తదుపరి చర్యలకు పోస్టుమార్టం నివేదిక రిపోర్టు ఆధారంగా ఉంటుందని చెప్పారు.

## రాజన్న బిడ్డను గెలిపించండి

### డాక్టర్ సునీత రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వైయస్ షర్మిల రెడ్డిని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీత రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం పులివెందుల పట్టణంలోని వైఎస్ వివేకానంద రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సునీత రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో రాజన్న బిడ్డ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వైయస్ షర్మిల రెడ్డి కి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదే విధంగా తన తండ్రిని అతి కిరాతకంగా చంపిన వ్యక్తులకు ఓటు వేయకుండా న్యాయం వైపు ఉన్న షర్మిల రెడ్డికి మీ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. షర్మిలారెడ్డి తరఫున ప్రతి ఇంటికి ప్రతి గడపకు వచ్చి ప్రచారం చేస్తానని పేర్కొన్నారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్. తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రాంతీయ పార్టీలను గెలిపిస్తే రాష్ట్రం ఈ విధంగా అధోగతి పాలవుతుందని అన్నారు. ఇప్పుడు ఇక్కడ ఉన్న ప్రాంతీయ పార్టీలు మూడు కేంద్రంలోని నరేంద్ర మోడీకి అమ్ముడుపోయాయని అయన పేర్కొన్నారు. బీజేపీ అంటే బీ అంటే బాబు జే అంటే జగన్ పీ అంటే పవన్ కళ్యాణ్ అని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంలో అనేక పనులను పక్కనపెట్టి రాష్ట్రాన్ని మద్యం రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు జగన్ బాగా కృషి చేశారని. ఈనెల 20వ తేదీన వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైయస్ షర్మిల నామినేషన్ వేయనున్నారని కావున ఈ నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ శివప్రకాశ్ రెడ్డి, పులివెందుల కాంగ్రెస్ నాయకులు వేలూరు శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, సిపిఐ, ఉమ్మడి కూటమి అభ్యర్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు మండలంలోని పలుగ్రామాల్లో బుధవారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. బిల్లూరువారిపల్లి రామాలయంలో సీత రామ లక్ష్మణ ఆంజనేయ స్వాములను పట్టు వస్త్రాలుతో ,వివిధ పుష్పలతో అలంకరించి వేదమాత్రాలతో పూజలు నిర్వహించి అభిషేకం నిర్వహించారు. సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వాములవారిని మంగళవాయిద్యాలుతో భజనలు చేస్తూ గ్రామ వీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కమనీయం జగదభి రాముని కళ్యాణం



రాజుపాళెం,మేజర్‌న్యూస్: వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ సీత సమేత శ్రీరాముని కళ్యాణం కనుల పండుగగా నిర్వహించారు శ్రీ రామ నవమి పండుగ పురస్కరించుకొని బుధవారంఅర్కటవేముల గ్రామంలోని పురాతన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణంలో ఈ కళ్యాణోత్సవం జరిగింది. సీతా సమేత శ్రీ రాముని ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక ఆసనంపై కూర్చుండబెట్టి ఈ కళ్యాణ తంతును అర్చకులు శాస్త్రయుత్తంగా జరిపారు. ఎంతో వైభవంగా సాగిన ఈ కళ్యాణ ఘట్టాన్ని తిలకించేందుకు ఇక్కడికి వచ్చిన ఆ గ్రామ మహిళలు ప్రజలు పులకించిపోయారు. భక్తిశ్రద్ధలతో శ్రీరామ నామస్మరణ చేస్తూ కళ్యాణోత్సవంలో పాలుపంచుకున్నారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ముందుగా శివ రామానంద స్వామి ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ధర్మము భక్తి భావంతో ముందుకు వెళ్లాలని స్వామీజీ సూచించారు. అలాగే సాయంత్రం శ్రీరాముని గ్రామోత్సవం జరిగింది భజన సంకీర్తనలతో ఆలయం మారుమోగిపోయింది. మండలంలోని రామాలయాల్లో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరామనవమి వేడుకల్లో ఆయా గ్రామ ప్రజలు పాలుపంచుకున్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న శ్రీ సీతారాముల గుడి వద్ద శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాతూరు గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నివాసం పక్కన ఉన్న పురాతన రామాలయం వద్ద ఉదయం అభిషేకం అలాగే శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అలాగే వచ్చిన భక్తులకు పానకం వడపప్పు పంపిణీ చేశారు అనంతరం మధ్యాహ్నం వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి పాతూరు గ్రామంలో పురవీధుల గుండా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పురవీధుల గుండా శ్రీ సీతారాముల గ్రామోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం వెంబడి కోలాటం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలా మీద భక్తులు పాల్గొన్నట్లు జైశ్రీరామ్ అంటూ భక్తులు భజన చేశారు. అలాగే కొత్తూరు గ్రామంలో రామాలయం వద్ద శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ రాములవారి గుడిలో ప్రత్యేక పూజలు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించినారు.

## శ్రీరాముడి జీవితం అందరికీ ఆదర్శనీయం

### - ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా



మదనపల్లె, మేజర్‌న్యూస్ : శ్రీరాముడి జీవితం అందరికీ ఆదర్శనీయమని మదనపల్లె నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా పేర్కొన్నారు. బుధవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తపల్లిలో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో ఆయన పాల్గొన్నారు. కళ్యాణాన్ని ఆయన ఎంతో శ్రద్ధగా తిలకించారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ శ్రీరాముడు ఎంతో గొప్ప పాలన అందించారన్నారు. ఆయన పాలన నేటి పాలకులు ఆదర్శమని కితాబునిచ్చారు. ఓర్పు,సహనానికి శ్రీరాముడు నిదర్శనమన్నారు. తాను సైతం ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పాలన చేశానని, మరోసారి ఆయన దీవెనలతో విజయం సాధించి సుపరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు కొత్తపల్లె వాసులు జహాకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ రామాంజనేయులు, నాదెండ్ల విద్యాసాగర్, నాగూర్ వలి, షంషీర్, బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి), జీవీ నాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజంపేటలో వైసీపీకి బిగ్ షాక్



రాజంపేట మేజర్‌న్యూస్: రాజంపేటలో వైసిపికి బిగ్ షాక్ తగిలింది. రాజంపేట వైసిపి ముఖ్య నేతలు బుధవారం తమ పదవులు, పార్టీకి కూడా రాజీనామా చేశారు. రాజంపేట మైనార్టీ నేత గండికోట గుల్జార్ భాష రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి, పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. అలాగే నందలూరుకు చెందిన భువనబోయిన లక్ష్మీనరసయ్య రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. మైనార్టీ నాయకుడు సయ్యద్ అమీర్ వర్ఫ్ బోర్డ్ సెక్రటరీ పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. దీంతో రాజంపేట నియోజకవర్గంలో వైసీపీకి గట్టి షాక్ తగిలినట్లయింది. ఐతే రాజీనామా చేసినవారు టీడీపీ గూటికి వెళ్లే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

## పెద్ద రంగాపురంలో వైభవంగా సీతారామ కళ్యాణం

### రసవత్రంగా సాగిన పార్వేటి ఉత్సవం



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణం పరిధిలోని పెద్ద రంగాపురం గ్రామం నందు బుధవారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని గ్రామంలో ప్రజలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పండితులు సీతారామ లక్ష్మణులను ప్రత్యేకంగా అలంకరించారు ఉదయం ప్రాతఃకాల పూజతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం గ్రామ పెద్దల సమక్షంలో సీతారామ లక్ష్మణ దేవస్థానం ఆవరణంలో సీతారాముల కళ్యాణం ఆలయ పండితులు శాస్త్రోదికంగా నిర్వహించారు. కళ్యాణానికి గ్రామంలోని గ్రామ ప్రజలందరూ మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం గ్రామ పెద్దల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం ఊరి పరిసర పొలిమేర ప్రాంతంలో గ్రామ పెద్దలు కలిసి కుందేలు పార్వేటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పార్వేటి కార్యక్రమంలో గ్రామంలోని యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుందేలును పట్టుకోవడానికి ప్రయత్నాలు చేశారు ఇందులో ఒక కుందేలను ఎవరు కూడా పట్టుకోలేకపోయారు. రెండు కుందేళ్ళను యువకులు పట్టుకున్నారు అనంతరం సీతారామ లక్ష్మణుల ఉత్సవ విగ్రహాలతో గ్రామం అంతా గ్రామోస్థవం నిర్వహించారు. అనంతరం భక్తులకు పానక, పప్పు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు సుధీర్ రెడ్డి

**నియోజకవర్గంలో నాకు అనువణువు తెలుసు**
**బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి**



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు నియోజక వర్గంలో నేను 3 సార్లు ఎమ్మెల్యేగా మరియు రాష్ట్ర మంత్రిగా పనిచేశానని జమ్మలమడుగు నియోజక వర్గంలో 15 ఏళ్ల పాటు గ్రావెల్ రోడ్లు, తారు రోడ్లు, సిమెంట్ రోడ్లు, మంచినీటి పథకాలు, వీధిలైట్లు ఇలా అన్ని రకాల అభివృద్ధి పనులు చేశానని, నువ్వు ఏమి చేశావని నాపై మాట్లాడుతున్నావని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆది నారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదినారాయణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గడపగడపకు తిరిగితేనే అభివృద్ధి చెందిందో లేదో తెలుస్తుందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నోరు జారి మాట్లాడుతున్నారని ఈ విషయంపై ఆయన తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఐదేళ్లుగా కేవలం అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణా,త్రాగునీటి వ్యాపారం, దుకాణదారులతో వ్యాపారాలు, కమిషన్ల దందా తప్పితే ఎలాంటి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. బ్రిడ్జి తెగిపోతే సంవత్సరం రోజుల పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడితే ఏమాత్రం పట్టించుకోలేదని, మైలవరంలో ఏకో పార్కు ఏర్పాటు చేసి చేనేతలకు ఎంతవరకు చేయూతనందించారో చెప్పాలన్నారు. జమ్మలమడుగు నియోజక వర్గంలో వచ్చే ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యేగా నన్ను, కడప ఎంపీగా దేవగుడి భూపేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి పార్టీ అధికారంలోకి వస్తేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందు తాయన్నారు. జమ్మలమడుగులో స్టీల్ ప్లాంట్ నిర్మాణం తప్పకుండా జరుగుతుందని తద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా నియోజక వర్గం రాష్ట్రంలోనే తలమాణికంగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కావున జమ్మలమడుగు నియోజక వర్గంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను కడప ఎంపీగా భూపేష్ రెడ్డిని కష్టపడి ఓట్లు వేయించి, వేని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరామునికి పట్టు వస్త్రాలు సమర్పించిన రితేష్ రెడ్డి



కాశినాయన మేజర్‌న్యూస్ : బద్వేలు నియోజకవర్గ పరిధిలోని కాశినాయన మండల పరిధిలోని కోడిగుడ్లపాడు, బాలరాజుపల్లె, బాలాయపల్లె, గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా రాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు రాజారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గురువిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు పంగా రవీంద్ర రెడ్డి, బసిరెడ్డి రవీంద్రారెడ్డి, లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డి, రోహిత్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, దీన్నేపు కృష్ణారెడ్డి, జయరాం రెడ్డి, హుస్సేన్ అయ్య, కిట్టయ్య యాదవ్, అక్కి నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటరెడ్డి, లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బాల్ రెడ్డి, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలా అరాచకం కావాల్నా

**అవినీతి అరాచక పాలన సాగనంపాలి: రమేష్ నాయుడు**



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : అభివృద్ధి కావాలా అరాచకం కావాలా అని బిజెపి నాయకులు పోతుకుంట రమేష్ నాయుడు ప్రజలను ప్రశ్నించారు. ఒంటిమిట్ట మండలం ఒంటిమిట్టలో లోని దిగువ వీధిలో ఎన్డీఏ కూటమి పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అలాగే అసెంబ్లీ అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం కి మద్దతుగా బిజెపి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం జరిగింది. శ్రీరామ నవమి సందర్భంగా ఒంటిమిట్టలో శ్రీరాముని దర్శించుకుని అనంతరం స్థానిక మండల అధ్యక్షులు బాలరాజు శివరాజ్ ఆధ్వర్యంలో ప్రజలను ఓటు అడగడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ అభివృద్ధి వైపు ప్రజలు ఉండాలనా లేక అరాచకం వైపు ఉండాల్నా నిర్ణయించు కునే సమయం ఆసన్నమైందని , రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా అవినీతి అరాచక ప్రభుత్వం నడుస్తున్నదని, దీన్ని ప్రజలు తిరస్కరించడానికి సిద్ధంగా ఉన్నారని, కావున రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే డబల్ ఇంజన్ సర్కార్ ఉండాలని ,కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరి ప్రసాద్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర ,బిజెపి నాయకులు జీకే నాగరాజు ,వెంకటసుబ్బయ్య, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందాం

**ప్రజలకు నిస్సార్ అహ్మద్ సతీమణి తస్నీమ్ పిలుపు**



మదనపల్లె,మేజర్‌న్యూస్ : రాష్ట్ర భవిష్యత్తు కోసం మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుందామని మదనపల్లె నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ సతీమణి తస్నీమ్ పిలుపునిచ్చారు.బుధవారం 8,9 వార్డుల్లో కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్,నాయకులు పసుపు రవి ఆధ్వర్యంలో ముమ్మరం ప్రచారం నిర్వహించారు.నిస్సార్ అహ్మద్ సతీమణి తస్నీమ్ మరియు ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం,మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటా చలపతి,క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, జేసీఎస్ ఇన్‌ఛార్జ్ బావాజాన్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ పనిచేశారన్నారు.నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు.సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్సీపీకి పట్టం కట్టాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా రాజంపేట పార్లమెంట్ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

కడప, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి పర్యవేక్షణ నిమిత్తం వ్యయ పరిశీలకులు బుధవారం సాయంత్రం జిల్లాకు చేరుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.విజయ్ రామరాజు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 21-కడప పార్లమెంటరీ నియోజకవర్గానికి బ్యాచ్ నెంబర్ 2013 చెందిన రమేష్ భారతి 124-బద్వేల్,126-కడప 129-పులివెందుల,130- కమలాపురం నియోజకవర్గాలకు బ్యాచ్ నెంబర్ 2014 చెందిన సత్యేంద్ర సింగ్ మెహరా (ఐఆర్ఎస్), 131-జమ్మలమడుగు, 132- ప్రొద్దుటూరు 133 మైదుకూరు నియోజకవర్గాలకు బ్యాచ్ నెంబర్ 2015 చెందిన రాజేష్ కుమార్ మీనా ఐఆర్ఎస్‌జిల్లాకు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక

**పాల్గొన్న ముక్కా రూపానంద్ రెడ్డి దంపతులు**



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు మండలం ఓబునపల్లి హరిజనవాడ, అరుంధతివాడ ఎర్ర మిట్ట కాలనీలోని శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలో సతి సమేతంగా పాల్గొన్న రైల్వే కోడూరు టీడీపీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి కళ్యాణ మహోత్సవ వేడుకకు హాజరైన ముక్కా రూపానంద రెడ్డి దంపతులను ఆహ్వానం మేరకు వారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆహ్వానించిన వారు ప్రేమ్ చంద్, వినోద్ కుమార్,గడికోట సుబ్బరాయుడు, కస్తూరి రాజయ్య నాయుడు, సుబ్బయ్య గారి చంద్ర, గడికోట రాజేంద్ర, బాలు నాగేంద్ర, గడికోట మోహన్ సాయి, గడికోట మధు,పోలిన గణేష్,చంద్రశేఖర్, కస్తూరి సుబ్బరాయుడు, బైనపల్లి యువత, మరియు బైనపల్లి ఆలయ కమిటీ.చంద్రశేఖర్, కస్తూరి సుబ్బరాయుడు,కస్తూరి చంద్ర, గడికోట రాజేంద్ర, గడికోట సుబ్బరాయుడు, కస్తూరి ఈశ్వరయ్య, కూకట్ల ఈశ్వరయ్య , సర్పంచ్ లలితమ్మ, నాగభూషణం, నారాయణ, యశ్వంత్, నగిరిపాటి నాగేశ్వర తదితరులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బత్తిని వేణుగోపాల్ రెడ్డి, మైసురవారిల్లి సర్పంచ్ సంయుక్త ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమపాలలో అందిస్తా ..

మొదటిపేజీ తరువాయి



రాగానే కార్యకర్తల పైన పెట్టిన కేసులన్నీ ఎత్తివేస్తానని, అలాగే కార్యకర్తలకు ఎక్కడ అన్యాయం జరిగిన 20 నిమిషాల్లో వారి ముందు ఉంటానని, ప్రతి ఒక్క కుటుంబంలో పెద్దకొడుకుగా ఉండి వారి సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థిని మరియు రాజంపేట ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ఇంతటి బ్రహ్మరథం పట్టిన లక్కిరెడ్డిపల్లి మండల ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల మాజీ జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచులు టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# సీతారాముల స్వామి కల్యాణ వేడుకలో పాల్గొన్న టీడీపీ అభ్యర్థి వరద



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా స్థానిక బంగారయ్య కొట్టాలలోని సీతారాముల స్వామి వారి ఆలయాన్ని దర్శించుకొని, రాములవారి కల్యాణ వేడుకలో పాల్గొన్న తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల వరదరాజులరెడ్డి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు అన్ని రకాలుగా మంచి పాలన అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధిపై పరుగులు పెడుతుందన్నారు.

## పస్తం అంజిని సన్మానించిన నాయకులు



కడప సిటి, మేజర్‌న్యూస్ : నూతనంగా వైఎస్ఆర్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమి తులైన బేడా బుడగ జంగం నాయకులు పస్తం అంజిని అయన ఇంటి దగ్గర వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పస్తం అంజి నిత్యం ప్రజల కొరకు కష్టపడతారని అయన వైసీపీ పార్టీ కోసం చేసిన సేవలు గుర్తించి వైసీపీ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి డిప్యూటీ సీఎం ఎస్ బీ అంజాద్ బాషా పస్తం అంజిని జిల్లా వై ఎస్ ఆర్ సీపీ ప్రధాన కార్యదర్శి గా నియమిచడం సంతోషంగా ఉందన్నారు అంజి మరెన్నో మంచి ఉన్నత పదవులు పొందాలని ఆశాభావం వ్యక్తంచేశారు ఈ కార్యక్రమంలో భక్తకవి అశోక్ కుమార్, బాలు, వినోద్ కుమార్, సింగోటం ఆంజనేయులు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

కడప, మేజర్‌న్యూస్ : యవత సమాజ సేవలో భాగంగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ముఖ్య అతిథిగా విచ్చేసిన పోటిపాటి ప్రతాప్ రెడ్డి అన్నారు, శ్రీరామనవమి సందర్భంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి ఆధ్వర్యంలో చెన్నూరు ఆంజనేయపురంలో జరుగుతున్నటువంటి శ్రీరామనవమి ఉత్సవ వేడుకల్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈమధ్య కాలంలో రక్తం దొరకగా 15 రోజుల పసిబిడ్డ మరణించిందని అలాంటి మరణాలు తప్పాలంటే ఖచ్చితంగా యువత సేవా భావంతో రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే నినాదాన్ని పాటించాలని రక్తదానం మీద ఉన్న అపోహాలను పోగొట్టుకొని రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు. శ్రీరామనవమి రోజు ఈ యొక్క రక్తదాన కార్యక్రమం రిమ్స్ బ్లడ్ బ్యాంకు అందించినందుకు రింగ్స్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమస్త సభ్యులు మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్ అయినా వరప్రసాద్, కాశి, సురేంద్ర, సిరి చందన, ప్రవళిక, యుగంధర్, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమిని పురస్కరించుకొని ప్రజలకు పానకం,వడపప్పు వితరణ



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లె పట్టణం కోటవీధిలో మదనపల్లె నవయుగ స్వర్ణ కారుల సంఘం మరియు జువలరీ షాప్ ఓనర్స్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.బుధవారం నవమి పండుగను పురస్కరించుకొని జరిగిన శ్రీరామ నవమి వేడుకలకలకు అఖిల భారత విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు,రాష్ట్ర స్వర్ణకారుల సంఘం కార్యనిర్వహణ కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాములవారి భారీ చిత్ర పటానికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు, సర్వజనులకు పానకం,వడపప్పు పంచిపెట్టారు.అదేవిధంగా వేసవిని దృష్టిలో వుంచుకొని ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ శ్రీసీతారాముల స్వామి వారి కృపాకటాక్షం ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.హిందువులు ప్రతి యేటా జరుపుకునే పండుగలలో శ్రీరామనవమి అత్యంత పవిత్రమైనదన్నారు.ఆయన జీవితం మానవాళికి స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో జువెలరీ షాప్ యజమానులు స్వర్ణకారులు పాల్గొన్నారు.

# శాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతిఒక్కరూ సహకరించాలి

## జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు, ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు కడప పార్లమెంట్ నియోజకవర్గం తోపాటు, జిల్లాలోని అన్ని అన్ని నియోజకవర్గ స్థానాలకు కేంద్ర ఎన్నికల కమీషన్.. ఈ నెల 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో.. బుధవా రం కలెక్టరేట్ విసి హాలులో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తోకలిసి కలెక్టర్ వి.విజయ్ రామరాజు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు మాట్లాడు తూ.. సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణకు గాను.. మార్చి 16న కేంద్ర ఎన్నికల కమీషన్ షెడ్యూలు విడుదల చేయడం జరిగిందని, అదే రోజు నుండి జిల్లా అంతటా మోడల్ కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి ఆ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నామని తెలిపారు లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంభందించి పోలింగ్ సిబ్బంది సిద్ధంగా ఉందని.. అందుకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, జోనల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ఎన్నికల విధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో.. ఈవిఎం, వివి ప్యాడ్స్ ద్వారా ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని ... ఈవిఎం, వివి ప్యాడ్స్ తగినన్ని మనకు ఉన్నాయన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతవరంలో పారదర్శకంగా నిర్వహించడానికి ఎంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వేలన్స్, వీడియో సర్వేలన్స్, వీడియో వ్యూయింగ్, అకౌంటింగ్, ఎంసిఎంసి బృందాలను సెక్టోరల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈవిఎం, వివి ప్యాడ్స్ ను అన్ని రాజకీయ పార్టీల నేతల సమక్షంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్, సిబ్బంది విధులకు మొదటి రెండమైజేషన్ పూర్తి చేశామన్నారు. శాంతి భద్రతల దృష్ట్యా కూడా.. అవసరమైన భద్రతా సిబ్బందికి డ్యూటీలు కేటాయించడం జరిగిందన్నారు.ఆనంతరం లో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లా సరిహద్దుల్లోని అన్ని చెక్ పోస్టులతో పాటు జిల్లా వ్యాప్తంగా గట్టి భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి వాహనాన్ని తనికీ చేసి.. అక్రమ నగదు, వస్తు రవాణా జరగకుండా కట్టుదిట్టం చేయడమైనదన్నారు. ఎవరైనా.. అధిక మొత్తంలో నగదు, బంగారు నగలు, వస్త్రాలు తదితర వస్తువుల కొనుగోలుకు సంబందిం చిన డాక్యుమెంట్లను.. దగ్గర ఉంచుకుని ప్రయాణించాల్సి వుంటుందన్నారు. పోలింగ్ స్టేషన్లలో పూర్తి స్థాయి భద్రత ఏర్పాట్లు, వెబ్ కాస్టింగ్, అదనపు బలగాలు, వీలయితే ప్రత్యేక ఫోర్సును ఉపయోగిస్తామన్నారు. అందులో భాగంగా కంట్రోల్ రూములు 24 గంటలు అందుబాటులో ఉన్నాయన్నారు. మోడల్ కోడ్ అమలులో ఉండటం వల్ల జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నియమావళిని తప్పకపాటించాలన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు సంబంధించి ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి ఆ రోజు నుండి 25వ తేదీ వరకు అభ్యర్థుల నుండి నామినేషన్ పత్రాల స్వీకరణ, 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ గడువు, మే 13వ తేదీన పోలింగ్ ప్రక్రియ, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించేలా.. ఇప్పటికే ఎన్నికల కమీషన్ షెడ్యూలు ఖరారు చేసిందన్నారు. మన వైఎస్ఆర్ జిల్లాలో ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించ డానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సంసిద్ధంగా ఉందని, ఈ ఎన్నికలలో అర్హత ఉన్న ప్రతి ఓటరును భాగస్వామ్యాన్ని చేయడానికి అన్ని సదుపాయాలను కల్పించామ న్నారు.పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా రిటర్నింగ్ అధికారి ఎన్నికల నోటీసు విడుదల చేయడం జరుగుతుందన్నారు. అదే రోజు నుండి అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్వీకరించడం ప్రారంభమ వుతుందన్నారు అదే సమయంలో జిల్లాలోని అన్ని నియోజికవర్గాలలో సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికల పబ్లిక్ నోటీసు విడుదల చేసి అదే రోజు నుండి అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్వీకరించడం చేపడతారన్నారు. ఎన్నికలలో పోటి చేసే అభ్యర్థులు, తమ నామినేషన్ పత్రాలను తేది:18.04.2024 నుండి తేది:25.04.2024 వరకు ప్రభుత్వ సెలవు దినములలో మినహా ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరుకు సంబంధిత రిటర్నిం గ్ అధికారుల వద్ద దాఖలు చేసుకోవచ్చును. కడప లోక్ సభ నియోజకవర్గానికి కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా ఎన్నికల అధికారి మరియు, కడప లోక్ సభ నియోజికవర్గం (21) ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, ఆయా శాసన సభ నియోజకవర్గ కేంద్రాల యందలి ఎన్నికల అధికారికి నామినేషన్ లను అందజేయవచ్చును. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్ల పత్రాలు దాఖలు చేయవచ్చున్నారు.

# పీలేరులో నల్లారి అన్నదమ్ములు ఇద్దరు గెలు పొందుతారు

## టిడిపి నాయకుడు అతికా షఫీ సాహెబ్



పీలేరు మేజర్ న్యూస్ : వచ్చే నల 13వ తేదీ జరిగే ఎన్నికలలో పీలేరు టిడిపి అభ్యర్థి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలు అఖండ మెజారిటీతో గెలుపొందుతారని టిడిపి సీనియర్ నాయకుడు ప్రముఖ పారిశ్రామికవేత్త పేదల పెన్నిధి షేక్ అతిక షఫీ సాహెబ్ బుధవారం తెలిపారు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పీలేరు నియోజకవర్గంతో పాటు రాజంపేట కోడూరు రాయచోటి మదనపల్లి తంబళ్లపల్లి పుంగనూరు నియోజకవర్గాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని పీలేరు నియోజకవర్గంలోని కెవిపల్లి మండలం జిల్లెల్ల మంద వద్ద పీలేరు లని సదుంరోడ్డు లో వంతెన నిర్మించాలని నియోజకవర్గం లని సిమెంట్ రోడ్లు మురికినీటి కాలువలు నిర్మించాలని కలిగిరి మండలంలో సైనిక్ స్కూల్ జేఎన్టీయూసీ పాలిటెక్నిక్ కళాశాలను నిర్మించారని ఆయన తెలిపారు. కిషోర్ కుమార్ రెడ్డి గత ఎన్నికలలో స్వల్ప మెజారిటీతో ఓటమి పొందాలని గత ఐదు సంవత్సరాలలో 1000 కోట్ల విలువ చేసి ప్రభుత్వ ఆస్తులను కాపాడారని వైసీపీ నాయకులు చేసిన దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొన్నారని. ప్రతి గ్రామంలో తిరుగుతూ అందరిని చైతన్యవంతులు చేశారని ఇతని సేవను గమనించి చంద్రబాబు నాయుడు జాతీయ హోదా కల్పించారని. వీరి కుటుంబానికి వంద సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉందని రాజకీయాలను అడ్డం పెట్టుకుని అన్నదమ్ములు ఇద్దరు హత్య రాజకీయాలు చేయలేదు అని కోట్లాది రూపాయల సంపాదించుకోలేదని అతికా షఫీ తెలిపారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభని వెలికి తీయాలి

## ఇంపాక్ట్ ట్రైనర్ కర్నాటి బ్రహ్మానందరెడ్డి



కలసపాడు మేజర్‌న్యూస్ :కలసపాడులో ఇంపాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వ రరావు పర్యవేక్షణలో ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.ఆది నారాయణ రెడ్డి అధ్వర్యంలో ‘ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్ - 138 బ్యాచ్‌ని విజయవంతంగా ముగించుకొని అటెండెన్స్, అసైన్మెంట్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, వారి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోవడం, నేర్చుకోవడం జరిగిందని అలాగే తాను తెలుసుకున్న, నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు చదువులో ఉత్తమ ప్రతిభ కనభరిచేటట్లు, వారు మానసికంగా ఒత్తిడికి లోను కాకుండా చదువులో అభివృద్ధి చెందేటట్లు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారు భవిష్యత్తులో ఏది సాధించాలనుకుంటున్నరో దానిపై అవగాహన కల్పించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దేందుకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ద్వారా తమ వంతు కృషి చేస్తానని అలాగే కలసపాడు నందు లిఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ కలసపాడు పేరుతో క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ క్లబ్ ద్వారా పేద విద్యార్థులకు మరియు యువతకు మంచి దారిలో నడిచే విధముగా అవగాహన కల్పించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దేందుకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ద్వారా తమ వంతు కృషి చేస్తానని కర్నాటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఈ విజయానికి సహకారం అందించినటువంటి ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆది నారాయణ రెడ్డి , ఇన్‌చార్జెస్, కిషోర్ రెడ్డి , కో- ఆర్డినేటర్స్ ఛక్రి మరియు రవీంద్ర, మెంటర్స్‌కి ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీరామనవమి సందర్భంగా శిల్పారామంలో ప్రత్యేక కార్యక్రమాలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: సంస్కృతి సాంప్రదాయాల సమా హారం శిల్పారామంలో శ్రీ రామనవమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు సందర్శకులకు వడపప్పు, పానకం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గం టల నుండి డ్యాన్స్ మాస్టర్ సూర్య, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారి చిన్నారులచే సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గణనాయ కాయ గణదైవతాయ గణాధ్యక్షాయ ధీమహి.. అంటూ సాగే ఈ పాటతో మొదలై దండకడియాల్... దస్తీ రుమాల్ మస్తుగున్నోడంటివే పిల్లో, ఉరుముల రమ్మంటినే మెరుపుల రమ్మంటినే పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు సూర్య, పరిపాలన అధికారి సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## లేక్ ఫ్రంట్‌లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: సంస్కృతి సాంప్రదాయాల సమాహారం డా. వై.యస్.ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్, పులివెందు లలో శ్రీరామ నవమి పండుగ పర్వ దినాన్ని పురస్కరించు కొని బుధవా రం సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు సందర్శకులకు వడపప్పు, పానకం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి స్థానిక విజయవాడ ఎక్సలెం ట్ ఇన్స్టిట్యూట్ వారి నాగార్జున (ఈ.ఎం) స్కూల్, పులివెందుల డ్యాన్స్ మాస్టర్ చిట్టి ఆధ్వర్యంలో వారి చిన్నారులచే సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. రాములోడు వచ్చినాడురో అంటూ సాగే ఈ పాటతో మొదలై హే కళ్ళజోడు కాలేజీ పాప జూడు, దంచవే మేనత్త కూతురా, ఆ లింగ్ లింగ్ లింగ్ లింగిడి లింగ్డి కింద జంగిడి తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పం దన వచ్చిం ది. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు చిట్టి, పరిపాలన అధికారి సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన బుశెట్టి గోపీనాథ్



పొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణ పరిధిలో బుశెట్టి ధనలక్షుమ్మ శ్రీరాములు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుశెట్టి జువలర్స్ వారు వసంత పేట బుశెట్టి కళ్యాణ మండపం దగ్గర బుశెట్టి గోపినాథ్ చేతుల మీదుగా చాలివేంద్రం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఎండ ప్రభావం ఎక్కువగా ఉండడం వల్ల బాటసారులకు, ప్రయాణికులు, ప్రజలకు నీళ్ళ మజ్జిగ దాహం తీర్చుటకు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న మని తెలిపారు.. ప్రతి ఒక్కరూ దప్పికొనక నీళ్లను మజ్జిగ సేవించి దాహం తీర్చుకోవాలని కోరారు. ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరం ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శూలం శివప్రసాద్, మేనేజర్ రమణ, కొండయ్య తదితరులు పాల్గొన్నారు

## చెన్నారెడ్డి పల్లెలో శ్రీరామ మహోత్సవము



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామంలో శ్రీరామ నవమి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి ముందుగా శ్రీరామ నవమి పూజలు నిర్వహించి అందరికీ ప్రసాదాలు పానకాలు అంద జేయడం జరిగింది. అనంతరం శ్రీ రాముని ఉత్సవము చెన్నారెడ్డి పల్లె పురవీధుల గుండా ఊరేగింపుగా కొనసాగింది. ఊరేగింపులో పిల్లలు పెద్దలు ఆడవారు కుంకుమలతో ఆనంద ఉత్సవాలను చేసుకోవడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామనవమి ఉత్సవాలు అత్యధిక ఘనంగా నిర్వహించారు.

## ధర్మానికి నిలువెత్తు నిదర్శనం శ్రీరాముడు



రాజంపేట, మేజర్ న్యూస్ ధర్మబద్ధమైన మానవ జీవనానికి నిలువెత్తు నిదర్శనమైన శ్రీరాముడు మానవులందరికీ అన్ని కాలాలలో ఆదర్శప్రాయుడయ్యాడని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక మెయిన్ రోడ్డు లోగల ఆంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న రామా యణ సప్తాహం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైన బుధవారం ఆయన శ్రీరామనవమి ప్రాధాన్యాన్ని గురించి ఉపన్యసించారు. దుష్ట శిక్షణ కోసం శిష్ట రక్షణ కోసం భగవంతుడు వివిధ సమయాలలో వివిధ రూపాలలో అవతరిస్తూ ధర్మసంస్థాపన చేస్తుంటా డని ఆయన పేర్కొన్నారు. సాక్షాత్తు శ్రీ మహా విష్ణువే మానవునిగా అవతరించి ఎన్నో కష్టనష్టాలు చుట్టుముట్టినా ధర్మాన్ని విడిచిపెట్టని పురుషోత్తముడు శ్రీరాముడు అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ వేద పండితులు యతి రాజం హరినాధ శర్మ, రవికుమార్ శర్మ, శ్రీ భగవద్గీత సేవా సత్సంగం అధ్యక్షులు బొమ్మవరం మునీశ్వర్ రెడ్డి, కార్యాధ్యక్షులు తుంగా వెంకట రమణా రెడ్డి, కోశాధికారి నాగా వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొట్టా రామచం ద్రయ్య నాయుడు, చీనేపల్లి చంగయ్య పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



పెద్దమండ్యం, మేజర్ న్యూస్, ఏప్రిల్ 17 : పెద్దమండ్యం మండ లంలోని పలు గ్రామలలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని రామాలయాలును విద్యుత్ కాంతులతో అలంకరించి, సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి పేద మంత్రాలతో పూజ నిర్వహిం చారు. కుశావతి నదీ తీరాన వెలసిన శ్రీ కోదండ రామాలయం లోనూ, బిక్కమండ్లపల్లి, రెడ్డివారిపల్లి, రామాలయంలోనూ, కలచెర్ల ముసల కుంట బండ్రేవు, సిద్ధవరం, శివపురం, వెలిగల్లు బండమీదపల్లి పంచాయతీల్లో రామా లయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేశారు. అనంతరం రాత్రి సమయంలో పిల్లనగ్రోవి, కోలాటాలతో బాణసంచా వేడుక లతో, సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలతో ఊరేగింపుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు మణికంఠ శర్మ, ప్రసాద్ స్వామి, పవన్‌కుమార్ స్వామి, నరసింహ స్వామి, ఆస్తుతస్వామి, విజయకుమార్ స్వామి, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి మహోత్సవం



(సంబేపల్లి - మేజర్ న్యూస్): పురాణ పురుషుడు పురుషోత్తముడైన శ్రీ రామచంద్రుని శ్రీరామ నవమి మహోత్సవం సంబేపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారామ ఉత్సవ విగ్రహాలకు పురోహితులు కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు పితృ వాక్ పరిపాలితుడైన శ్రీరామచంద్రుని గుణగణాలను వివరించారు. ప్రస్తుత సమాజం శ్రీరాముని ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన భావాలు ఆధ్యాత్మిక చింతనతో జీవించాలని తెలిపారు. అనంతరం భక్తాదులకు తీర్థప్రసాదాలు అందించారు సాయంత్రం సీతా లక్ష్మణ హనుమత్ సమేత రాముల వారి ఉత్సవ విగ్రహాలను సంబేపల్లి పురవీధులలో ఊరేగించారు. కార్యక్రమంలో భక్తాదులు ఆధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : శ్రీరామనవమి పర్వదిన వేడుకలు పట్టణం లోని చిత్తూరు బస్టాండ్, వాల్మీకి సర్కిల్ నందు వీఆర్ ఎస్-ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా శ్రీరాముడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి జైశ్రీరామ్ అని నినాదాలు చేశారు.ఇందులో భాగంగా వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ప్రజలకు ప్రసాదం, పానకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్య క్షులు పొదల నరసింహులు మాట్లాడుతూ వాల్మీకి రాముని విశిష్టతను కొని యాడారు. శ్రీరాముని జీవిత చరిత్రను రామాయణం రూపంలో లిఖించి ఆయన ఖ్యాతిని భావితరాలకు అందించిన ఘనత వాల్మీకిదేనని కొని యాడారు. శ్రీరాముని జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందు కు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నాయ కులు మేకల విజయ మోహన్,పిడుగు రఘునాథ్,చెన్నం రమణ,తలారి కృష్ణ,కొటికి శేఖర, శంకర, శేఖర, శివకుమార్, కృష్ణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన శ్రీరామనవమి



పీలేరు మేజర్ న్యూస్ పీలేరు మండలంలో బుధవారం శ్రీరామ నవమి పండుగను భక్తులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. పీలేరులని ప్రకాశం రోడ్డు సదుం రోడ్డు చిత్తూరు రోడ్డులోని బాపూజీ నగర్‌లో ఉన్న ఆలయాలకు రంగులు పూసి విద్యుత్ దీపాలతో దేదీప్తమానంగా అందంగా అలంకరించారు. భక్తులు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పూజలు చేసుకున్నారు ధర్మ కర్త మండలి వారు మధ్యాహ్నం జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణోత్సవం



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట మండలంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణోత్సవం అత్యంత వైభ వంగా నిర్వహించారు. స్థానిక పోకనాటి వీధిలో వెలసి ఉన్న రామాలయంలో సీతారాములకు ప్రత్యేకంగా అలంకరించి, కన్నుల పండుగగా సీతా రాముల కళ్యాణోత్సవం జరిగింది. వైశ్య బజారులోని రామాలయంలో సీతారాములకు ప్రత్యేకంగా అలంకరించి ఘనంగా పూజలు చేశారు. బి. కొత్తకోట పట్టణంలో పురవీధులలో స్వామి వారిని పుష్పపల్లకిలో ఊరేగించారు. మండలంలోని పలు గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా ప్రతి రామాలయాల్లోను అభిషేకాలు, భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

## కన్నుల పండుగగా శ్రీ సీతారామ కళ్యాణం



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని స్థానిక పాత సంత మార్కెట్లో వెలసిన పడమటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల్, బబ్లు శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని శాస్త్రోత్సవంగా జరిపించారు. పట్టు పీతాంబరాలు ధరించి పెళ్లి మండపంలో ఆసీనులైన వరుడు శ్రీరామచంద్ర మూర్తి వధువు సీతమ్మ తల్లిని దర్శించుకుని భక్తులు తరించిపోయారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరామ చంద్రమూర్తి జీవితగాథ గురించి భక్తులకు వివరించారు. శ్రీ సీతా రాముల జీవితం చాలా కష్టాలతో కూడుకున్నదని అన్ని కష్టాలలో కూడా ఆ దంపతులు ఏ రోజు సత్యాన్ని ధర్మాన్ని విడనాడ లేదన్నాడు. పతికి తోడుగా జానకి మాత అన్ని రకాల ఆడంబరాలను వదిలి ఆ రామచంద్రుని వెంట అడవుల కేగిందని అందుకే మూడు తరాలు దాటుతున్న ఆ ఆదర్శ దంపతులను దేశం మొత్తం ఇప్పటికీ స్మరించుకుంటున్నారని అన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీ సీతా రాముల ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో రమణ, వెంకట నాథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కే.ప్రభాకర్ రెడ్డి, పి.ప్రతాపరెడ్డి, పి. రామిరెడ్డి, జి.రాము, బద్రి, సూర్యనారాయణ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రమణారెడ్డి, కే.వెంకట చలమా రెడ్డి, కే.కర్ణ, పద్మనాభ రెడ్డి, శివన్న, కృష్ణమూర్తి రెడ్డి, రాఘవరెడ్డి, వరద గోపాల్ రెడ్డి, రామాంజనేయులు, రంగారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

గాలివీడు ,మేజర్ న్యూస్ మండలంలో పలు గ్రామాల్లో బుధవారం శ్రీరామనవమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గాలివీడు, గోరాన్ చెరువు, అరవీడు, నూలివీడు, చీమలు చెరువుపల్లె ,పూలుకుంట, బోరెడ్డిగారి పల్లి, ఎగువ గొట్టివీడు పంచాయతీల్లోని రామాలయాలలో సీతారామ ఆలయాల్లో ప్రత్యేక అలంకరణ, పూలమాలలు వేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆయా ఆలయాల యందు భక్తులు స్వామి వారికి కాయ, కర్పూరం సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు, ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలతో పాటు ఉచిత అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు, కొన్ని ఆలయాల యందు కోలాటాలు,భజనలు వంటి వినోదాత్మక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

గేటు వద్ద శ్రీ రామాలయంలో.. శ్రీరామ నవమి వేడుకలను భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని వేద మంత్రోచ్చరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాన్ని విద్యుత్‌కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# భూమి విషయంలో తనను చంపుతామని బెదిరిస్తున్నారు

**- తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు**



మదనపల్లె,మేజర్‌న్యూస్: భూవివాద గొడవల్లో భాగంగా ఓ వ్యక్తి తన అనుచరులతో కలిసి చంపుతామని బెదిరిస్తున్నాడని బాధితుడు గొల్ల భాస్కర్ తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు.అలాగే బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి తన ఆవేదన వ్యక్తం చేశాడు.బాధితుడి కథనం మేరకు వివరాలు.మదనపల్లె మండలం, వలసపల్లె గ్రామానికి చెందిన మల్లప్ప కుమారుడు,గొల్ల భాస్కర్ వికలాంగుడు.ఈనేపథ్యంలో మల్లప్పకు 1986లో 2-73 ఎకరాల భూమిని ప్రభుత్వం మంజూరు చేసింది.అప్పటి నుంచి ఆ భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు.అయితే మదనపల్లెకు చెందిన పి.జైపాల్ ఆ భూమి తనదేనంటూ నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి న్యాయం కోరుతూ కోర్టును ఆశ్రయించాడు. దీంతో న్యాయస్థానం తప్పుడు కేసుగా భావించి కొట్టివేసింది.పైగా నకిలీ పట్టాను కూడా రద్దు చేసింది.అప్పటి నుంచి ఇరువర్గాల మధ్య వివాదం నడుస్తోంది.ఇదిలావుండగా 2019లో మల్లప్ప మరణించాడు.దాంతో భాస్కర్ పొలంలో వ్యవసాయం చేసుకుంటుండగా జైపాల్ అడ్డుకుంటూ గొడవలకు పాల్పడుతున్నాడు.పొలంలోకి ప్రవేశిస్తే చంపుతానంటూ బెదిరిస్తున్నాడు.దీంతో భాస్కర్ తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు.అలాగే ప్రెస్ క్లబులో మీడియా సమావేశం ఏర్పాటు చేసి న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని భాస్కర్ విజ్ఞప్తి చేస్తున్నాడు.

## నాలుగవ రోజు అగ్నిమాపక వారోత్సవాలు



పులివెందులటౌన్, మేజర్‌న్యూస్: అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా బుధవారం పులివెందుల పట్టణంలోని శ్రీ సాయి హెచ్.పీ గ్యాస్ గోడౌన్ లో పనిచేస్తున్న సిబ్బందికి ఇన్చార్జి ఫైర్ ఆఫీసర్ ఎల్ రామకృష్ణ ఆధ్వర్యంలో గ్యాస్ గోడౌన్ దగ్గరికి వెళ్లి గ్యాస్ గోడౌన్లో పనిచేస్తున్న సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంలో ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ వెంటిలేషన్ చేసిన కిటికీలలో ఎలుకలు లోపలికి ప్రవేశించకుండా జాలరీలు అమర్చుకోవాలని, గోడౌన్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ఎండు గడ్డి గాని, ఎండు ఆకులు గాని లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి ఫైర్‌ఎక్స్ట మిషన్‌ని ఎలా ఉపయోగించాలి అని డెమో ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి హెచ్.పీ గ్యాస్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం



రాజంపేట మేజర్‌న్యూస్: ప్రింటింగ్ హాండ్స్ వచ్చిందా సంస్థ ఆధ్వర్యంలో గత 28 రోజులుగా నిర్వహిస్తున్న మంచినీళ్లు చలివేంద్రంలో బుధవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంచినీటితోపాటు చల్లటి మజ్జిగను కూడా పంపిణీ చేశారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని బాటసారుల కొఱకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు పి.వెంకటరమణ, రాధాకృష్ణారెడ్డి, రామచంద్రయ్య, నరసారెడ్డి, వెంకటరామిరెడ్డి, సుబ్బారావు, నందకిషోర్, మెంటా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషన్ నిబంధనలు తూచా తప్పక పాటించాలి

**రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**





కడప, మేజర్‌న్యూస్: కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తూచా తప్పక పాటిస్తూ.. నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుందని.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. సాధారణ ఎన్నికల దృష్ట్యా.. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై డిఆర్వో గంగాధర్ గౌడ్ తో కలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు గానీ, వారి ప్రతిపాదకులు గానీ నామినేషన్లు దాఖలు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ సూచించిన నిబంధనలను తప్పక పాటించాలన్నారు. యంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వ్యూయింగ్ టీం, ఎక్స్పెండేచర్డెచర్ మానిటరింగ్ తదితర టీములు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తున్నాయన్నారు. అలాగే.. షాడో అబ్జర్వేషన్ కూడా 24/7 నిరంతర నిఘా నిర్వహించడం జరుగుతుందన్నారు. సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ అంతా పారదర్శకంగా జరుగుతుందన్నారు. జిల్లాలోని మొత్తం 2035 పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసులతో పాటు ఎన్. సి.సి., స్కౌట్ గైడ్ ల సేవలను వినియోగించడం జరుగుతుందన్నారు. గుర్తించిన 527 క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ఫోర్స్ భద్రతతో పాటు.. వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ బూతు వద్ద స్త్రీ, పురుషులకు వేర్వేరు క్యూలైన్లు అలాగే సీనియర్ సిటీజన్లు, గర్భిణీలకు, వికలాంగులకు ప్రత్యేక క్యూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి.. అన్ని రకాల ఫారాలకు సంబంధించి అభ్యర్థనలు పరిశీలించి పూర్తి చేయడం.జరిగిందన్నారు. ఎన్నికల విధులకు అన్ని కేటగిరీల వారీగా సిబ్బందికి విధులను కేటాయించడం జరిగిందన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగులు, హెచ్.ఆర్. పాలసీ నియామక ఉద్యోగులకు మాత్రమే విధులను కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సచివాలయ వలంటీర్ల సేవలను ఎక్కడ వినియోగించడం లేదన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కూడా.. ప్రభుత్వ ఉద్యోగులైన సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా ఆయా సచివాలయాల్లోనే పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.ఈవిఎం ల పరంగా లెక్క ప్రకారం జిల్లాకు సరిపడా మేర సిద్ధంగా ఉన్నాయన్నారు. 12వ తేదీన మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టడం జరిగిందని, మే 27న రెండవ రెండమైజేషన్ పూర్తి చేస్తామన్నారు. అలాగే ఈ నెల 13, 14వ తేదీల్లో పివో, ఏపీవో లకు మొదటి విడతలో ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. మే నెల మొదటి వారంలో రెండవ విడత ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది ఇప్పటివరకు 1200 మంది పోస్టల్ కోసం నమోదు చేసుకున్నారని.. ఈ నెల 25 లోపు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఇతర జిల్లాల్లో ఉన్నవారి జాబితా కూడా పోస్టల్ బ్యాలెట్ కోసం సేకరిస్తున్నామన్నారు. మే నెల 1-5 లోపు ఓటరు స్లిప్పుల పంపిణీ కూడా పూర్తి చేస్తామన్నారు. మొత్తం ఎన్నికల సంసిద్ధతకు సంబందించిన అన్ని పనులను మే నెల 10వ తేదీ నాటికి పరిసమాప్తం చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల షెడ్యూల్ - నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు పాటించాల్సిన గైడ్ లైన్స్ ను జిల్లా కలెక్టర్ వివరించారు. పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా రిటర్నింగ్ అధికారి ఎన్నికల నోటీసు విడుదల చేయడం జరుగుతుందన్నారు. అదే రోజు నుండి అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్వీకరించడం ప్రారంభమవుతుందన్నారు. అదే సమయంలో జిల్లాలోని అన్ని నియోజికవర్గాలలో సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికల పబ్లిక్ నోటీసు విడుదల చేసి అదే రోజు నుండి అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్వీకరించడం చేపడతారన్నారు. ఎన్నికలలో పోటి చేసే అభ్యర్థులు, తమ నామినేషన్ పత్రాలను తేది:18.04.2024 నుండి తేది:25.04.2024 వరకు ప్రభుత్వ సెలవు దినములలో మినహా ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరుకు సంబంధిత రిటర్నింగ్ అధికారుల వద్ద దాఖలు చేసుకోవచ్చునన్నారు. ఆన్లైన్ లో కూడా తమ నామినేషన్ లను దాఖలు చేయవచ్చున్నారు. కడప లోక్ సభ నియోజికవర్గానికి కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా ఎన్నికల అధికారి మరియు, కడప లోక్ సభ నియోజికవర్గం (21) ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, ఆయా శాసన సభ నియోజకవర్గ కేంద్రాల యందలి ఎన్నికల అధికారికి నామినేషన్ లను అందజేయవచ్చును. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్ల పత్రాలు దాఖలు చేయవచ్చున్నారు. గుర్తింపు పొందిన రాష్ట్ర లేదా జాతీయ పార్టీ అభ్యర్థి కోసం అదే నియోజకవర్గంలో ఒక ఓటరు ప్రతిపాదిస్తే సరిపోతుందని తెలిపారు. గుర్తింపు లేని పార్టీ అభ్యర్థి లేదా స్వతంత్రత అభ్యర్థి కోసం అదే నియోజికవర్గంలో 10 మంది ఓటర్లు ప్రతిపాదించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఖర్చు కోసం అభ్యర్థి పేరు మీద ఒక అకౌంట్ మాత్రమే తెరచి వాటి నకలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల్లో పోటి చేసే జనరల్ అభ్యర్థికి రూ.25 వేలు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు రూ.12,500 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలి. అలాగే.. %మీూ% కు పోటీచేసే జనరల్ అభ్యర్థికి రూ.10 వేలు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు రూ.5,000 చెల్లించాలన్నారు. అభ్యర్థులు తమ డిపాజిట్ మొత్తం నగదు గా కానీ చలానా ద్వారా కానీ సంబంధిత రిటర్నింగ్ అధికారికి అందజేయవచ్చును. చెక్కులు స్వీకరించబడవని వివరించారు. ఎన్నికల నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు నామినేషన్ కు వచ్చే సమయంలో అర్హతలు, ఆధారాలకు సంబంధించి అనుబంధ పత్రాలును వెంట తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ఫారం-26 లో పొందు పరిచిన డాక్యుమెంట్లన్నింటినీ నోటరీ చేసిన అఫిడవిట్ తో సమర్పించాలి. అందులో అభ్యర్థి వివరాలు, ఆస్తి వివరాలు తదితర వివరాలన్నీ సరైనవిగా ఉండాలన్నారు. ఎన్నికల ప్రచారంకు సంబంధించి రాజకీయ పార్టీలు, పోటీచేసే అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులు.. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ప్రచార ప్రకటనలు, బహిరంగ ప్రచారంకు ఉపయోగించే అనౌన్స్మెంట్, బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలు.. వంటి ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలంటే మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సి.ఎం.సి.) నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాల్సివుందన్నారు. ఓటింగ్ సమయంలో రాజకీయ పార్టీల తరపున పోలింగ్ కేంద్రంలో హాజరయ్యే ఏజెంట్లు గానీ, పార్టీ తరపు లేదా ఎవరైనా సరే.. ఏవిఎంలను డిస్టబ్ చేసే చర్యలకు పాల్పడితే.. చట్టపరమైన శిక్షకు గరవ్వడమే కాకుండా రాజకీయ భవిష్యత్తును శాస్వితంగా రద్దు చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఎక్కడైనా అధికారులు కానీ, పార్టీల ప్రతినిధులు కానీ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే సి.విజిల్ యాప్ ద్వారా, లేదా కమాండ్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 లేదా కాల్ చేసి తెలిపితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వీవింగ్ టీం, తదితర టీముల సభ్యులందరూ ఎన్నికలలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించేలా సూచనలిస్తున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాకేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పి. హరిప్రసాద్(తెదేపా), కానుగ దానం (బీఎస్పీ), జి. లక్ష్మణ్ రావు (బిజెపి), బి.పాల్ సుధాకర్ (కాంగ్రెస్), ఎం. భారత్ రెడ్డి (వైఎస్ఆర్ సిపి), డా.బి శ్రీనివాసులు, ఎం. తిరుమల్ రెడ్డి(ఆప్) మనోహర్ (సీపీఐఎం) తదితరులతో పాటు.. సంబందిత ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# యర్రగుంట్లలో వాడ వాడల సీతారాముల కళ్యాణం





యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : శ్రీరామనవమి హిందువులకు ముఖ్యమైన పండుగ, దేశవ్యాప్తంగా శ్రీరాముని జన్మదిన సందర్భంగా శ్రీరామనవమి పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. వీధులలో తాటాకు పందిళ్లు, పండగ రోజున ఉపవాసాలు జాగారాలు చేస్తూ శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించడం, అన్నప్రసాదాలను, అనంతరం గ్రామోత్సవాలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుగుతుంటాయి. మండలంలోని చిలమకూరు నడివూరులోని 124 సంవత్సరాల చరిత్ర గల శ్రీ సితారాములు దేవాలయంలో కులమతాలకు అతీతంగా గ్రామ పెద్దలు అందరు కలసి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని ప్రజలంతా పాల్గొన్న ఈ కార్యక్రమంలో దాదాపు 8000 మందికి పైగా అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు. అనంతరం చెక్కభజనలు, కోలాటాలు గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.